1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

మొక్కలు నాటిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన అనంతరం వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఎస్బిసిఐ రాఘవరావు, ఆర్.ఐ లు సూరప్ప నాయుడు, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్వైజర్ డాక్టర్ ఉష రాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాముని గుండ్ల తండా గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమగు మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సీజనల్ డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి జ్వరాల, రోగాల బారిన పడకుండా గ్రామంలో తమ పరిసరాలను ఎప్పటికప్పుడు ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి. డాక్టర్ శివకుమార్, ఏఎన్ఎం సునీత, పద్మ, ఆశా వర్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలి

- నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టాలి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- విలేకర్ల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులు నిండి పంటలు సాగు కు అనుకూల వాతావరణమున్నా పెట్టుబడి కోసం రైతుభరోసా కానరావడం లేదని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేయాలని, పంట పెట్టుబడి కోసం రైతుభరోసా వెంటనే ఇవ్వాలని కోరారు. వ్యవసాయానికి అనువుగా వాతావరణం ఏర్పడటంతో రైతు ప్రతినిధులు, అఖిల పక్ష నాయకులతో వర్క్ షాప్, సమావేశం జిల్లా, ఎడమ కాల్వ ఆయకట్టు స్థాయిలో పెట్టే వారన్నారు. రైతుల సలహాలు, సూచనలు తీసుకుని కార్యాచరణ, రుణ ప్రణాళిక రూపొందించి అమలు చేసే వారనితెలిపారు. నేడు ఆ విధానం కానరావడం లేదని విమర్శించారు. బహిరంగ మార్కెట్లో కల్తీ విత్తనాలు, కల్తీ క్రిమి సంహారక మందులు వస్తున్నాయని, రైతులు వాటి వల్ల నష్టపోయే ప్రమాదముందని, వాటిపై నిఘా కరువైందని అన్నారు. వెంటనే తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వంద రోజుల్లో 6 గ్యారంటేలు అమలు చేస్తామని 2, 3 మాత్రమే అమలు చేశారని, అమలు కోరుతూ ప్రజా ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని అన్నారు. డిండి ప్రాజెక్టు డీపీఆర్, పర్యావరణ అనుమతులు వెంటనే తీసుకోవాలని, దీనివల్ల జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 3.5లక్షల ఎకరాలు సాగయ్యే అవకాశాలుంటాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పై ఉన్న ఎత్తిపోతల పథకాలు వెంటనే ప్రభుత్వం చేపట్టి లక్ష ఎకరాల రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ వరద కాల్వ నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలోని 30 చెరువులను నింపాలని కోరారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్య ప్రజలు ఆసుపత్రులకు వెళితే మందులు లెవంటున్నారని, సరిపోను మందులు నిల్వ ఉంచాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డి. మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి టీ.రామ్మూర్తి, నాయకులు బి.పాండు, కృపాకర్ రెడ్డి, కోటిరెడ్డి, వినోద్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

టాప్రా ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు టాప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పై ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు చేస్తారని, ఆరోగ్యశ్రీ కార్డు వున్న సాధారణ వ్యక్తులకు కూడా ఉచిత కంటి పరీక్షలు ఉచిత ఆపరేషన్లు చేనున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్‌కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్యం వారేవారి వాహనంలో ఉచితంగా తీసుకొని వెళ్లి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారని పేర్కొన్నారు. కావున విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9 నుండి 14 వరకు మిషన్ పరివర్తన్

- విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ చిత్రలేఖన, పాటల పోటీలు

కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మిషన్ పరివర్తన్ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 9 నుండి 14 వరకు ఆయా శాఖల ద్వారా విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.గురువారం ఆయన ఈ విషయమై ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ నెల 9 న సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ పరివర్తన్ (మత్తుమందులు లేని నల్గొండ) కార్యక్రమం కింద మత్తు పదార్థాల వల్ల, ప్రత్యేకించి గంజాయి వల్ల కలిగే దుష్ఫలితాలు, తదితర అంశాలపై గోడ పత్రిక ఆవిష్కరణ ఉంటుందని, అంతేకాక మీడియా ప్రతినిధులకు ఈ అంశంపై అవగాహన సదస్సుతో పాటు, ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇదే రోజున అన్ని స్థాయిలలో విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ చిత్రలేఖన, పాటల పోటీలు నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిఇఓ ను ఆదేశించారు.ఈ నెల 12న ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మానవహారంతో పాటు, ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, మైకులు,పోస్టర్లు, వాల్ రైటింగ్,ఫ్లెక్సీల ద్వారా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఈనెల 13న వ్యవసాయ శాఖ ద్వారా అన్ని రైతువేదికలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే యువతను రైతులను కార్యక్రమమలో భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణ కు సంబంధించిన వీడియోలను, ఆడియో లను ప్రదర్శించాలన్నారు. ఈనెల 14న అన్ని శాఖల అధికారులు,సిబ్బందితో పెద్ద ఎత్తున ముగింపు సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్ల వారిగా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ, ప్రత్యేకించి వారం పాటు వివిధ శాఖల ద్వారా జిల్లా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా విద్యాశాఖ, ఎక్సైజ్, పోలీస్, మున్సిపల్, వ్యవసాయ, వైద్య ఆరోగ్య , ఎస్ఐలు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయం దండగ కాదు - పండుగ

- ఎమ్మెల్యే బాలు నాయక్



నవతెలంగాణ-డిండి

దేవరకొండ నియోజక వర్గం డిండి మండలంలోని వీరబోయినపల్లి గ్రామ సమీపంలో డిండి లిఫ్టు ఇరిగేషన్ టర్నల్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి డిండి లిఫ్టు ఇరిగేషన్ టర్నల్ పనులకు ఎమ్మెల్యే దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాజెక్టు మత్స్య కార్మికులకు, రైతులకు ఉపయోజపడుతుందన్నారు. 9నెలలో ప్రాజెక్టు ను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలి అని కాంట్రాక్టర్ ను అదేశించారు. అనంతరం డిండి మండల కేంద్రంలో సి.యం.సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, వివిధ శాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చైతన్య సదస్సును విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయ్ విహార్ సెమినార్ హాల్ లో ఈనెల 10, 11 తేదీలలో (శనివారం, ఆదివారం) రెండు రోజులపాటు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి వినియోగదారుల చైతన్య సదస్సు , వర్క్ షాప్ లను విజయవంతం చేయాలని క్యాట్కో రాష్ట్ర నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, అన్నెబోయిన మట్టయ్య కోరారు. గురువారం పట్టణంలోని కోర్టుల సముదాయం ఎదుట రాష్ట్ర వినియోగదారుల చైతన్య సదస్సు ,వర్క్ షాప్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారులను పరిరక్షించే చట్టం. ఈ చట్టంలో లోపభూయిష్టమైన ఉత్పత్తులు, అసంతృప్తికరమైన సేవలు, అన్యాయమైన వాణిజ్య ఉత్పత్తులకు సంబంధించి వినియోగదారులకు భద్రతను అందిస్తోందన్నారు. రాష్ట్ర చైతన్య సదస్సు, వర్క్ షాప్ విజయవంతం కావడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు బహునూతల వేణుగోపాలరావు, ఎండీ. ఇబ్రహీం, దేవులపల్లి శ్రీనివాసాచారి, ఎండీ. మస్తాన్ అలీ, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ ఆశయ సాధనకు యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలి

- పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టిన మహోన్నతుడు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ భట్టాచార్య అనేక సంస్కరణలు చేపట్టిన మహోన్నతుడని, ఆయన ఆశయ సాధనకు యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో మాజీ సభ్యులు బుద్ధ దేవ్ భట్టాచార్య మృతికి సంతాపం ప్రకటిస్తూ గురువారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సుధాకర్‌రెడ్డి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, సీపీఐ(ఎం) సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూశారని,దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కోల్‌కతాలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు తుదిశ్వాస విడిచారని చెప్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2004లో ప్రభుత్వ ఎన్జీ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన సమరభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారన్నారు. 2000-2011 వరకు వరుసగా 11 ఏండ్లపాటు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలందించారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి గా బల్లిగంజ్ ప్రాంతంలోని రెండు చిన్న గదుల ప్రభుత్వ అపార్ట్‌మెంట్‌లో నివసించడం అంటే ఆయన సింపుల్ సిటీకి నిదర్శనమన్నారు.1944, మార్చి 1న భట్టాచార్య ఉత్తర కోల్‌కతాలో జన్మించారని, 1966లో సీపీఎం ప్రాథమిక సభ్యుడయ్యారని, 1968లో పశ్చిమ బెంగాల్ డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు.1971లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 1982లో కార్యదర్శివర్గ సభ్యుడిగా.. 1984 నుంచి పార్టీ కేంద్ర కమిటీకి అతిథిగా ఉన్నారు. 1985లో కేంద్ర కమిటీ సభ్యుడిగా 2000 నుంచి పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పనిచేశారని తెలిపారు.. బుద్ధదేవ్ కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కాలేజ్ పూర్వ విద్యార్థి. ఆయన పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టేముందు ఉపాధ్యాయుడిగా పనిచేశారని తెలిపారు. 1977లో తొలిసారి కాశిపూర్-బెల్గాచియా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1987లో ఓడిపోయినా అదే ఏడాది జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచి మంత్రి అయ్యారని అన్నారు. 1987-96 మధ్య కమ్యూనికేషన్స్ అండ్ కల్చర్ డిపార్ట్‌మెంట్‌ను 1996-99 వరకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖను నిర్వహించాడు. అంచలంచెలుగా తన వృత్తి జీవితంలో ఎదిగిన బుద్ధదేవ్ జ్యోతి బసు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిపారు. ఆ తర్వాత 2001, 2006లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చారు. ఆయన అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లోనే నివసించేవారు. సీఎంగానూ అక్కడి నుంచే విధులు నిర్వర్తించారని తెలిపారు.. వీరికి భార్య మీరా, కూతురు సుచేతన ఉన్నారని చెప్పారు. పశ్చిమ బెంగాల్లో వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూసంస్కరణల చట్టాన్ని ఉపయోగించి కొన్ని వేల ఎకరాల భూ పంపిణీలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఉన్నప్పుడు మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి పని చేశారని చెప్పారు. ఆయన మరణం బెంగాల్ పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలడుగు నాగర్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, అనంతుల శంకరయ్య, పి. నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పామనగుండ్ల అచ్చాలు, కుంభం కృష్ణ రెడ్డి, కొండ వెంకన్న, శంకర్, నరేష్, పోలే సత్యనారాయణ, వరుణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మరణం ప్రజాస్వామ్య, లౌకిక శక్తులకు తీరని లోటు

ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య

పేదల కోసం నిరంతరం పాటుపడిన మొదటి తరం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య తెలిపారు. ఆయన మరణం ప్రజాస్వామ్య, లౌకిక శక్తులకు తీరనిలోటని పేర్కొన్నారు. ఐలు జిల్లా కమిటీ తరపున ఒక ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్లో దళితులకు అధిక నిధులు కేటాయించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర బిజెపి ప్రభుత్వం 2024-25 బడ్జెట్లో దళిత, గిరిజనుల జనాభా ప్రాతిపదికన బడ్జెట్ నిధులు కేటాయించాలని, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం కేవీపీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ భాస్కర్ టాకీస్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సమర్పించిన బడ్జెట్, 2024 సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టో దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించాయని, ఇది భారత రాజ్యాంగానికి స్పష్టమైన ఉల్లంఘనను ప్రతిబింబిస్తుందని ఆరోపించారు. గత దశాబ్ద కాలంగా బీజేపీ హయాంలో షెడ్యూల్డ్ కులాల బడ్జెట్ ఖర్చులు తగ్గుముఖం పట్టాయన్నారు. నీతి అయోగ్ సిఫార్సులు ఎస్సీ ల జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు రావాల్సిన కేటాయింపులు దాదాపు 16.2 శాతం ఉన్నాయని, కానీ పైన పేర్కొన్న షెడ్యూల్డ్ కులాల కోసం అంచనా వేసిన కేటాయింపులు గత 10 సంవత్సరాల బడ్జెట్ అంచనాలలో బడ్జెట్‌లో 11శాతం దాటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కట్టెల శివ, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు రెమిడాల పరుష రాములు, డాక్టర్ తోట నరసింహ, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొట్టు శివకుమార్, బొల్లు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బొంగరాల వెంకులు, నాయకులు కొండా వెంకన్న, పోలే సత్యనారాయణ, సైదులు, మారన్న, నరసింహ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన



కేంద్ర ప్రభుత్వానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాలు ఇచ్చిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం నల్గొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండంపల్లి సరోజ మాట్లాడుతూ ఇటీవల సమర్పించిన బడ్జెట్ దళితులను వ్యవసాయ కార్మికులను పూర్తిగా విస్మరించాయని, ఇది భారత రాజ్యాంగానికి స్పష్టమైన ఉల్లంఘన అని అన్నారు. భారతదేశంలోని దళితులు ప్రధానంగా వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగాలలో ఉపాధి పొందుతున్నారని ఇది వారి నిరంతర సామాజిక, ఆర్థిక, అట్టడుగున జీవనం విధానం ఉన్నట్లు అర్థమవుతుంది. సామాజిక అభివృద్ధికి, దళిత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం తగిన బడ్జెట్‌ను కేటాయించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస పట్టణ ఉపాధ్యక్షుడు పనస చంద్రయ్య, సిఐటియు నాయకులు పల్లె నగేష్, ప్రజా సంఘాల నాయకులు దండెంపల్లి మారయ్య, జ్యోతి, పామనగుండ్ల కలమ్మ, రాజు, మాధవి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం దళితులకు బడ్జెట్లో నిధుల కేటాయింపు పై వివక్షత చూపిస్తుందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దళితుల అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులో వివక్షత ప్రదర్శిస్తుందన్నారు. ప్రైవేటు రంగంలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు దౌర్జన్యం జరగకుండా రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఆదిమల్ల సుధీర్ ,వంటే పాక నాగార్జున, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.



భూగర్భ జలాలు పెంచుకోవాల్సిన బాధ్యత మనదే

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు గురువారం మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో గ్రామ అధికారులు , సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి, ఇంకుడు గుంతలు తీశారు.. ప్రతిఒక్కరూ తమ ఇంట్లో మొక్కలు నాటడంతోపాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విష రోగాల వ్యాప్తి చెందకుండా నివారించవచ్చున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శేషగిరిశర్మ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దున్నపోతుల గండీ లిఫ్ట్ ఇరిగేషన్‌పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండల రైతుల చిరకాల స్వప్నమైన దున్నపోతుల గండీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈనెల 11న లిఫ్ట్ ఇరిగేషన్ జరిగే ప్రదేశాన్ని నీటి కాలవని పరిశీలించడానికి ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పరిశీలనకు వస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ శంకర్ నాయక్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాసు, మండల అధ్యక్షులు బాలునాయక్,అంజి రెడ్డి, నాయకులు బండి నాగేశ్వరరావు , అశోక్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



దేవరకొండ



నకిరేకల్

విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ -దేవరకొండ

జనగాం జిల్లా కేంద్రంలో న్యాయవాదులు అమృత రావు , వారి సతీమణి కవిత లపై పోలీసు లు చేసిన దాడికి నిరసనగా దేవరకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీ లు ధరించి నిరసన తెలిపారు. అనంతరం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. నేడు తెలంగాణ జిల్లాలలోని కోర్టులలో విధులు బహిస్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు తెలిపారు.

నకిరేకల్ : జనగామ పోలీస్ స్టేషన్ లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూజర్ల శంభ య్య , ప్రధాన కార్యదర్శి మంగ సైదులు ప్రతినిధులు కొండ యాదగిరి, చౌగోని నాగరాజు, వంగాల నర్సిరెడ్డి, అక్కినేపల్లి వీరస్వామి, నర్సింహారెడ్డి, ఎండి ఆఫీస పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ - చండూరు

మనస్థాపానికి గురై మహిళ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మండలంలోని తాస్కానిగూడెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాస్కానిగూడెంకు చెందిన పాలకూరి ఇంద్రజకు 8 ఏండ్ల క్రితం వివాహం అయింది. పిల్లలు కాకపోవడంతో, భర్త బాలరాజు దూరంగా ఉండడంతో మనస్థాపానికి గురై తన ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది . వెంటనే కుటుంబ సభ్యులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆమె మృతిచెందింది. మృత్యురాలి తల్లి అనుమంతు బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

3వ రోజూ కొనసాగిన న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ-హుజూర్ నగర్



జనగామ జిల్లా కేంద్రంలో టౌన్ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించి వారిపై చేయి చేసుకోవడానికి నిరసనగా జేఏసీ పిలుపుమేరకు కోర్టు ముందు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. అనంతరం రెండవ అదనపు జిల్లా జడ్జి శ్యామ్‌శ్రీకి మరియు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య న్యాయవాదులు అంబటి శ్రీనివాసరెడ్డి సిహెచ్ యాదగిరి ఎమ్మెస్ రాఘవరావు క్రమతం నాగర్జున ధూళిపాల శ్రీనివాస్ అంజయ్య కే సురేష్ వి జి మూర్తి వెంకటేష్ శంకర్రావు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

నవతెలంగాణ-మఠంపల్లి




మండల కేంద్రంలోని దళిత కాలనీ నుండి స్థానిక పరిశ్రమలకు వెళ్లే రహదారి చినుకు పడితే చిత్తడిగా మారి ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటోంది. ఈదారిపై పరిశ్రమలకు నిత్యంకార్మికులు ద్విచక్ర వాహనాలద్వారాప్రయాణం చేస్తుంటారు. వ్యవసాయ భూములకు సైతం ఈదానిపై రైతులు ట్రాక్టర్ల ద్వారా వెళ్లి వ్యవసాయం చేస్తుంటారు. నడిచి వెళ్లే వారి పరిస్థితి మరి దయనీయంగా ఉంటుంది. వర్షాకాలం వస్తే ఈ దారి వెంట పనులకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని కాలనీవాసులు, కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈహదారని బాగు చేయాలని కార్మికులు,రైతులు కోరుతున్నారు.

ఆయకట్టు రైతులకు తొలగిన నీటి కష్టాలు

- కర్ణాటకలో దంచికొట్టిన వానలు
- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

నవతెలంగాణ-మునగాల

సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంతో.. బోరు బావులతో విసిగి వేసారిన రైతులకు నీటి కష్టాలు దూరమయ్యాయి. రెండు వారాల క్రితం కూడా రైతులు నీటి కోసం బోరు బావులు తవ్వుకున్నారు. ఇందు కోసం వేలాది రూపాయలు ఖర్చు చేశారు. అయినా చుక్క నీరు దొరకలేదు. మోటార్లు పైపు లైన్ల కోసం లక్షలు వెచ్చించి నష్టాల పాలైయ్యారు. ఒక్కసారిగా నాగార్జున సాగర్ డ్యాంలోకి పూర్తి స్థాయిలో నీరు చేరటంతో ఆయకట్టు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఏడాది కూడా సాగర్ రిజర్వాయర్‌లోకి నీరు వస్తుందో లేదోనని రైతులు ముందుగా బెంగ పడ్డారు. కృష్ణా పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆల్మట్టి, జూరాల, చివరకు శ్రీశైలం వరకే వరద నీరు పరిమితమవుతుందనే అనుమానాలు కూడా రైతులను వెంటాడాయి. అయితే మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొట్టాయి. వరదలు ముంచెత్తాయి. దీంతో నిరంతరంగా కృష్ణానదికి వరద ప్రవాహం కొనసాగింది. ఏకదాటిగా లక్షలాది క్యూసెక్కుల నీరు వచ్చి చేరటంతో శ్రీ శైలం జలాశయం కూడా నిండు కుండాలా మారింది. ప్రతి రోజు మూడు నుంచి నాలుగు లక్షల క్యూసెక్కుల వరకు వరద రిజర్వాయర్‌లోకి వచ్చి చేరటంతో రైతుల్లో సాగు నీటిపై ఆశలు మొదలయ్యాయి.



నాగార్జునసాగర్‌లోకి కూడా నీరు వస్తుందనే భరోసా కలిగింది. ఎట్టకేలకు పకృతి అనుకూలించటంతో సాగర్ వైపు వరద కదిలింది. గత ఏడాది కరువుతో అల్లాడిన రైతులు జలకళను చూసి తెగ మురిసిపోతున్నారు. ఈ నెల 2న నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సాగు నీరు విడుదల చేయటంతో రైతులు తెగ సంబరప డిపోతున్నారు. మొదలైన వ్యవసాయ పనులు వానాకాలం పంటలకు సాగునీరు విడుదల చేయటంతో సాగర్ ఆయకట్టు ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. నిన్న మొన్నటి వరకు సాగునీటిపై అనుమానాలు వుండటంతో రైతులు వ్యవసాయానికి దూరంగా వున్నారు. ఎలాంటి దుక్కులు దున్న లేదు. వరి నారు మళ్ళు చల్ల లేదు. ఎడమ కాల్వకు నీరు విడుదల చేయటంతో రైతులు పొలం పనుల్లో బిజీబిజీ అయ్యారు. విత్తనాలను సిద్ధం చేసుకుంటున్నారు. దుకాణాల్లో ఎరువులు కోనుగోలు చేస్తున్నారు. పెట్టుబడులకు రైతుల తిప్పలు పంటలు పెట్టుబడుల కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. అన్ని రకాల వస్తువులు ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరగటంతో రైతుకు వ్యవసాయం భారంగా మారింది. విత్తనాలు మొదలు కొని పంటలు చేతి కొచ్చే వరకు వేలల్లో ఖర్చులు పెరిగిపోయాయి. ప్రతి ఎకరాని 20 నుంచి 25 వేల వరకు పంటలకు పెట్టుబడి పెట్టాల్సి వుంటుంది. ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి దారుణంగా ఉంది.నాలుగు ఎ కరాల పంటలు సాగుకు కనీసం లక్ష రూపాయల వరకు పెట్టుబడులు అవసరం అవుతాయి. అయితే వీరికి బ్యాంకుల నుంచి రుణం అందని పరిస్థితి వుంది. ప్రయివేటు రుణాలు తెచ్చి అసలు మిత్తి కట్టలేక అప్పుల పాలౌతున్నరు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామన్న ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోలేదు. లక్షలాది మంది రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా అందక తిప్పలు పడుతున్నారు. పంటల సాగుకు పుష్కలంగా నీరు వున్నా వ్యవసాయ పెట్టుబడులు ఎల్లేదే కష్టంగా వుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రైతు భరోసా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సోలిపేట మూసీ డ్యాం కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ-సూర్యాపేట

సోలిపేట మూసి డ్యాం నీటి పారుదల లో అత్యంత కీలకంగా పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లోని సచివాలయంలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ కుమార్ రెడ్డి కి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో ఉన్న మూసి డ్యాం కుడి ఎడమ కాలువల నీటి పారుదల విభాగం లో గత సంవత్సరం కింద ఓ అండ్ ఎం లీనా మాస్ పవర్ సర్వీసెస్ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా 17 మంది పని చేస్తున్నారని తెలిపారు. వారిలో పిట్టర్, వెల్డర్, గేట్ ఆపరేటర్, లష్కర్, వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న నేటికి ఒక్క రూపాయి కూడా వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సంభందిత అధికారుల ద్వారా విచారణ చేసి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అనంతరం మూసి డ్యాం కార్మికులు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేగూరి నవీన్, వీరిజాల నాగరాజు, బాణోత్ సీతారాములు, భూపతి శ్రీనివాస్, చింతల పవన్ కళ్యాణ్, పందిరి రామ కృష్ణ, రెగూరి రాంబాబు , జతంగి వెంకులు, రాజేష్, బెల్లి మల్లేష్, ఎం రజినీ కాంత్, శివన్, శ్యామ్ సుందర్, భరత్ కుమార్, ఏ శ్రీరాములు, వేణు ప్రతాప్, మాల్సూర్ పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

నవతెలంగాణ-తిరుమలగిరి

పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఆధారమని ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడేందుకు చెట్లు దోహదపడతాయని స్వచ్ఛమైన గాలి అందుతుందని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సమాచారం అందించాలని. వెంటనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, కౌన్సిలర్ బత్తుల శ్రీను,ప్రియలత రాము గౌడ్,కుదురుపాక శ్రీలత రాములు,పత్తి పురం సరిత నాగార్జున, హనుమంతు యాదవ్ తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మద్దిరాల:

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుక్కడం ఆవాస ప్రాంతమైన లాఖ్యా తండా రోడ్డు వెంబడి వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం రామచంద్రాపురం గుమ్మడవెల్లి కుక్కడం కుంటపల్లి గ్రామాలలో నీ రైతులు కెనరా బ్యాంకులో రైతు రుణం తీసుకోగా మాకు మాఫీ రాలేదని కలెక్టర్ ను అడగగా వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎవరి మాటలో విని బెంగ పెట్టుకోవద్దని ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అవుతుందని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో నీటిని లో ఉన్న ప్రదేశాలను గుర్తించి చెత్త చెదారం లేకుండా రోడ్ల వెంబడి దోమలు ఉండే ప్రాంతాలలో దోమల మందులను పిచికారి చేయాలని, గ్రామాలలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రతిరోజు సీజనల్ వ్యాధుల పట్ల సర్వేలు చేయాలని సర్వేలు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పిహెచ్ సి సిబ్బంది తక్కువ ఉన్నందున డాక్టర్ నగేష్ కలెక్టర్ కువివరించగా కొత్తవారిని నియమిస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఒక లక్ష రూపాయలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీ పరికరాలకు మంజూరు చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల యొక్క అభ్యసన సామ్యార్థంలో పెంపొంచే విధంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిపిఓ యాదగిరి జెడ్పి సీఈవో అప్పారావు డిఎల్పిఓ నారాయణరెడ్డి డిప్యూటీ సీఈఓ శిరీష ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి , తహసీల్దార్‌ల్దార్ అమీన్ సింగ్ పశు వైద్యాధికారి సుజాత ,మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య మిషన్ భగీరథ ఏఈ అఖిల్ ,మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్ ,ఎంపీఓ ఇబ్రహీం ఏపీఓ వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

కోదాడ నుండి సాగర్‌కు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నుండి నాగార్జునసాగర్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు బస్ డిపో మేనేజర్ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు ఎత్తిన విషయం అందరికి తెలిసినదే అట్టి సమయంలో సాగర్ డ్యాం అందాలను తిలకించిడానికి కోదాడ డిపో నుండి ఈనెల 10, 11వ తేదీల్లో ప్రత్యేక ఎక్స్ప్రెస్ బస్సులను నడుపుతున్నట్లు తెలియజేశారు. ఉదయం 6.00 గం.లకు కోదాడ నుండి బయలుదేరి నాగార్జునసాగర్ వెళుతాయి. మార్గమధ్యలో సాగర్‌కు దెగ్గరలో ఉన్న బుద్ధవనంను కూడా చూపించడం జరుగుతుంది. తిరిగి సాయంత్రం 4.00 గం.లకు తిరుగు ప్రయాణం ఉంటుంది. ఇట్టి స్పెషల్ బస్సుకు అందరికి టికెట్ ఉంటుంది. లేడీస్ ఫ్రీ టికెట్ అనేది వర్తించదు. పెద్దలకు రూ.500లు, పిల్లలకు రూ300లుగా పెట్టడము జరిగినది. కావున మీరు వెంటనే ఫోన్ ద్వారా గాని డిపోకు వచ్చి గానీ సీట్లు బుక్ చేసుకోవచ్చును. వివరాలకు బుకింగ్ ఇంచార్జి అబ్దుల్ 7780433533, హరి 9573953143, విజయ్ 9966773403, కోదాడ బస్ స్టేషన్ 9959226302 ఫోన్ నెంబర్ లలో సంప్రదించగలరు అని కోరారు.

మొక్కలు జీవకోటి మనుగడకు మూలాధారం

నవతెలంగాణ-నూతనకల్

మొక్కలు జీవకోటి మనుగడకు మూలధారమని స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు

నవతెలంగాణ-మేళ్లచెరువు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎండీఓ ఆఫీస్ ముందు నిరసన తెలిపి ఎంపీడీవోకు మెమోరాండం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 40 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలో వెట్టిచాకిరి చేస్తున్నా.. వారి సమస్యలను పరిష్కరించడంలో ఏ ప్రభుత్వానికీ చిత్తశుద్ధి లేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులపై కపటప్రేమ చూపించిందే తప్ప వారి సమస్యలను పరిష్కారం చేయలేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కార్యదర్శులు సాదు వెంకన్న, వెంకటి, ఎం సైదులు, జై వెంకటేశ్వర్లు, ఉప్పలమ్మ, సైదా, కిరణ్, ఆనందరావు, గోవిందరాజు, వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, దేవకరణ, ఉమా, సైదమ్మ, కుమారి, రామకోటి, గోపి పాల్గొన్నారు.

కోదాడ రూరల్: గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమవారం రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తామని అర్హులైన కారోబార్లని బిల్ కలెక్టర్ గా నియమిస్తామని అర్హులైన వారిని సహాయ కార్యదర్శిగా నియమిస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని 10 నెలలు అవుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దుర్మార్గమని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పంచయతీ సిబ్బంది లింగయ్య, బాబు ,కుమారి, నరేష్, వెంకన్న, ఉష, నాగమ్మ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: జీపీ కార్మికులకు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు గురువారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రణపంగ వెంకన్నలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి నరసయ్య, గుగ్గిళ్ళ ఏడుకొండలు, వాస వెంకన్న, ఒగ్గు మట్టయ్య, బండి లచ్చిరెడ్డి, పాండురంగయ్య, మాతంగి సైదులు, రాములమ్మ, రమణ, రజిత ,ఎల్లమ్మ, జాన్ నాయక్, దూదియా నాయక్, విజయ్, సైదులు, నాగరాజు, లింగయ్య పాల్గొన్నారు.

మునగాల: గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఒక్కరోజు సమ్మె నిర్వహించి ఎంపీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్క ర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బండారు గురువమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు వాసిమేకల వెంకటేశ్వర్లు,జీపి వర్కర్స్ మండ ల అధ్యక్షుడు ఎల్ నాగార్జున్, కా ర్యదర్శి మామిడి వెంకన్న, డి రవి, పి నరసయ్య, ఎస్ గోపిరెడ్డి, జె. బజార్, ఎస్ రామారావు ఎస్ రఘు, శ్రీను, పాల్గొన్నారు.

మఠంపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సయ్యద్ రన్ మియా, సైదా, అంజయ్య వీరాస్వామి, గురువారెడ్డి, దేవదానం, మైసయ్య సైదా, కిట్టయ్య, రాకేష్, వీరాస్వామి, రాజేష్, సంతోషం, నాగలక్ష్మి కోటేశ్వరి, విమల పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ ప్రభుత్వం

- వ్యకాస, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవ తెలంగాణ-సూర్యాపేట

ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లోదళితుల, వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి లు ఆరోపించారు. గురువారం స్థానిక నల్లాల బావి సెంటర్ లో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించాయని, ఇది భారత రాజ్యాంగానికి స్పష్టమైన ఉల్లంఘనను బీజేపీ పాలనలో ప్రతిబింబిస్తుందన్నారు. భారత దేశంలోని దళితులు ప్రధానంగా వ్యవసాయ కార్మికులు ,అసంఘటిత రంగాలలో ఉపాధి పొందుతున్నారని, ఇది వారి నిరంతర సామాజిక



,ఆర్థిక అట్టడుగున జీవనం విధానం ఉన్నట్లు అర్థమవుతుందని పేర్కొన్నారు.సామాజిక అభివృద్ధికి, దళిత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం తగిన బడ్జెట్‌ను కేటాయించడం లేదని విమర్శించారు. నీతి అయోగ్ సిఫార్సుల ప్రకారం దళితుల జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు రావాల్సిన కేటాయింపులు దాదాపు 16.2శాతం ఉన్నాయని కానీ పైన పేర్కొన్న షెడ్యూల్డ్ కులాల కోసం అంచనా వేసిన కేటాయింపులు గత 10 సంవత్సరాల బడ్జెట్ అంచనాలలో బడ్జెట్‌లో 11శాతం దాటలేదన్నారు. షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపులు కేవలం అంకెలే కానీ ఫోకస్డ్ స్కీమ్‌లకు సరిపడా బడ్జెట్‌తో అందించడం లేదన్నారు.ఎస్సీలకు కేటాయించిన మొత్తం రూ. 1,65,493 కోట్లు, ఇది దాదాపు మధ్యంతర బడ్జెట్‌కు సమానంగా ఉంటుందని లక్ష్యం లేని కేటాయింపుల ట్రెండ్ కొనసాగుతోందన్నారు. దాదాపు 3.2శాతం (రూ.46,195 కోట్లు) మాత్రమే నేరుగా ఎస్సీలకు చేరుతోందనీ పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయాలను పెంచాలని, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ (ఎస్‌సిఎస్‌పి)ని జాతీయ స్థాయిలో అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్, కేవీపీఎస్ జిల్లా నాయకురాలు ఇరుగు రమణ, సురేష్, సిఐటియు నాయకులు కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవీన్ తెలంగాణ-సూర్యాపేట

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి లు అన్నారు. భట్టాచార్య అకాల మరణాన్ని చింతిస్తూ గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు, బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం తో భారతదేశంలోని కమ్యూనిస్టు శ్రేణులు తీవ్ర ఆవేదన లో కి నెట్టబడ్డారని అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిన మహా నాయకుడు బుద్ధదేవ్ భట్టాచార్య అని కొనియాడారు. బుద్ధదేవ్ భట్టాచార్య పరిపాలన వేలాదిమంది యువతకు ఉపాధి కల్పించారన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు అన్ని రంగాలలో అభివృద్ధి అయ్యేందుకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సిపిఐఎం పార్టీ పోలి టు బ్యూరో సభ్యునిగా చాలాకాలం పని చేశారని తెలిపారు. ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు రాంబాబు, వెంకట్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు కోడి ఎల్లయ్య కెవిపిఎస్ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

బోనాల పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

నవ తెలంగాణ-సూర్యాపేట

ఆదివారం నాడు జరిగే బోనాల పండుగ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపడుతున్నారు. గురువారం స్థానిక ఊర ముత్యాలమ్మ అమ్మవారి గుడిని డిఎస్పి రవి,సిఐ రాజశేఖర్ లు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనాల పండుగ సమయంలో భక్తులు



అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. షీ టీం బృందాలు కూడా మహిళా భక్తుల రక్షణ కోసం విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. భక్తులు పోలీసు వారికి సహకరించాలని, సంతోషంగా బోనాల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం, ఏఎస్ఐ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందుల దుకాణాలపై తనిఖీలేవి?

- రైతులకు అందుబాటులో ఉండని వ్యవసాయ శాఖ అధికారులు
- పురుగుల మందుల షాపుల యజమానులే వ్యవసాయ శాఖ అధికారుల పాత్ర పోషిస్తున్న వైనం
- ఈ రోగానికి ఏ మందు వాడాలో చెప్తున్న షాపుల యజమానులు..

నవతెలంగాణ-తుంగతుర్తి

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో తనిఖీల పేరుతో వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు చేసే హడావుడి అంతా ఇంతా కాదు...ఫొటోలకు ఫోజులిస్తారు ఆ తర్వాత వారిచ్చే డబ్బులకు కక్కుర్తి పడి అటు వెళ్లి తనిఖీలు చేసే ప్రయత్నం కూడా చేయరు.మండలంలో ఇప్పటికే 20కి పైగా పైగా పురుగు మందుల షాపులు వెలిశాయి.


మండలంలోని ప్రతి గ్రామంలో ఒకటి నుంచి రెండు షాపులు వెలిశాయి ఏ షాపులో కూడా ఏ పురుగు మందులు.విత్తనాలు ఎరువులు విక్రయిస్తున్నారు.వాటి ధర ఎంత అని సూచించే బోర్డులు కూడా ప్రదర్శించడం లేదు.పురుగు మందులను ఎరువులను తమకు ఇష్టం వచ్చిన రీతిలో రైతులకు విక్రయిస్తున్నారు ఇవన్నీ తెలిసిన వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పురుగు మందుల దుకాణంలో అనుమతి లేని వివిధ రకాల కంపెనీల కలుపు మందులు అధిక రేట్లకు విక్రయించి షాపు యజమానులు సొమ్ము తీసుకుంటున్నారు. ఇటీవల తాజాగా మండల పరిధిలోని ఓ గ్రామంలో రైతులకు చెందిన వరి పొలంలో కలుపు ఉందని దానికి కలుపు మందు ఇవ్వమని కోరగా షాప్ యజమాని ఇచ్చిన కలుపు మందు వాడడంతో 20 ఎకరాల్లో వరి పూర్తిగా మాడిపోయింది.ఈ విషయంపై రైతులు షాపు యజమానిని నిలదీసి అడగ ఎకరానికి 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి గుట్టు చప్పుడు కాకుండా చేతులు



దులుపుకున్నాడు.రైతులు వేసిన పంటలకు తెగుళ్లు రాగానే వ్యవసాయ అధికారులను సంప్రదించేందుకు కార్యాలయానికి వెళితే ఖాళీ కుర్చీలే దర్శనమిస్తుండడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో తెగుళ్ల నివారణకు పురుగుమందుల షాపుల యజమానులను ఆశ్రయిస్తున్నారు. దీంతో పురుగు మందుల యజమానులు వ్యవసాయ అధికారుల పాత్ర పోషిస్తుండడంతో, తెగుళ్లకు ఏ మందు వాడాలో ఎంత మోదాతులో వాడాలో చెప్తున్నారు.దీంతో చాలామంది రైతులు పురుగు మందుల యజమాలు ఇచ్చిన మందులు వాడిన ప్రయోజనం ఉండటం లేదని రైతులు వాపోతున్నారు. మండలంలో ఒక్కో దుకాణానికి ఒక్కోదర నిర్ణయించి కలుపు మందులు పురుగు మందులు విక్రయిస్తున్నారు.వాస్తవానికి వ్యవసాయ శాఖ అధికారులు తెగుళ్ళకు సంబంధించి వాటి నివారణకు రైతులకు అందుబాటులో ఉండే ప్రిస్క్రిప్షన్ రాసిస్తేనే దానిద్వారా రైతులకు ఉపయోగం ఉంటుంది. కానీ వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు లేకుండానే పురుగుమందు షాపుల యజమానులు తమకు అన్ని తెలుసునని వ్యవసాయ అధికారుల అవతారం ఎత్తి రైతులను మోసం చేస్తూ పనికిరాని మందులను రైతులకు అంటగట్టి జేబులు నింపుకుంటున్నారు అని విమర్శలు వస్తున్నాయి . మీరు ఇచ్చిన మందులు పనిచేయలేదని రైతులు షాపు యజమానులను నిలదీస్తే. నీవు సరైన మోతాదులో స్ప్రే చేయలేదని. నీళ్ల ఎక్కువ కలపడంతో మందు పనిచేయలేదని అందుకు కారణం తాను కానని పక్కకు తప్పుకుంటున్నారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండి రైతులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు మండలంలో పురుగు మందుల షాపులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి వారు చేసే ఆగడాలను అరికట్టి రైతులను కాపాడే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించాలని మండల రైతులు కోరుతున్నారు.

ఇటీవల తనిఖీచేశాం..త్వరలో మళ్లీ తనిఖీచేస్తాం

మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ



రైతులకు కార్యాలయంలో అందుబాటులో ఉంటున్నాను.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో క్రిమిసంహారక మందుల దుకాణాలను పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశాం. ఇటీవల రైతు రుణమాఫీ ఉండటం వల్ల అట్టి పనిలో నిమగ్నం కావడం వల్ల తనిఖీలు చేయలేదు. త్వరలో అన్ని షాపులను తనిఖీలు చేస్తాం. నా దగ్గరకు వచ్చే రైతులకు తెగుళ్ల నివారణకు సలహాలు సూచనలు ఇస్తున్నాం.

చాలా నష్టపోయాను

రైతు తూము మధుసూదన్, వెలుగుపల్లి



ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి సేద్యం చేస్తున్నాను. విపరీతంగా కలుపు రావడంతో కలుపు నివారణ కోసం కౌన్సిల్ ఆక్ట్, నామిని గోల్డ్, రైతు స్టార్ (నక్క తోకల మందు) వాడినా ఫలితం లేదు. దీంతో చాలా నష్టపోయాను.ఇప్పటికీ 13 ఎకరాలకు గాను 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టాను.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గురువారం, కొమ్ము సంజీవ్ గుండెపోటుతో మరణించడంతో అతడి మృతదేహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, గుర్రం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం కోసం అప్లికేషన్స్ దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తున్నట్లు ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను సమర్పించడానికి ఆగస్టు 10 వరకు ఆఖరి తేదీని పొడిగించినట్లు డీపీఆర్ఓ తెలిపారు. ఈ సంవత్సరం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఎన్నడూ లేని విధంగా విస్తృతమైన గ్రామీణ ఆవిష్కరణలపై దృష్టి సారించడమే కాకుండా మొత్తం 33 జిల్లాల్లోని 3 వేలకు పైగా గ్రామ పంచాయతీలకు, 550 మందికి పైగా ప్రభుత్వ అధికారులకు ఆవిష్కరణ సంస్కృతిపై అవగాహన కల్పించారు. ఆవిష్కర్తలు వాట్సప్ ద్వారా 9100678543 కు దరఖాస్తులను సమర్పించవచ్చు. పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ గురించి 100 పదాల వివరణ, నాలుగు అధిక-రిజల్యూషన్ చిత్రాలు మరియు రెండు వీడియోలు (2 నిమిషాలలోపు) పంపించగలరనీ కోరారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



ఆత్మకూరు(ఎం)..

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, కనీస వేతనం జీఓ నంబర్ 60 ప్రకారం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఒక్కరోజు సమ్మె పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు నిర్వహించిన సమ్మెలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డితో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వాలు గుర్తించడం లేదని, వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరుతూఎంపీ ఓపద్మావతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం, మాజీ జెడ్పీటీసీ ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, సీపీఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, ప్రజాసంఘాల నాయకులు సమ్మెలో పాల్గొని తమమద్దతును తెలియజేశారు. ఈ కార్యకంలో గ్రామ పంచాయితీ యూనియన్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు కూరెళ్ళ కిష్టయ్య ఇంద్రపెల్లి జ్ఞానేశ్వర్ మండల గౌరవాధ్యక్షులు నోముల స్వామి ఉపాధ్యక్షులు శ్రీను, కోశాధికారి సుదగాని రమేష్ సహాయకార్యదర్శి కూరెళ్ళ సైదులు, నాయకులు కవిత, నర్సిరెడ్డి, తాల్లపల్లి నరసింహ, చారి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో ఒక రోజు సమ్మె కార్యక్రమంలో గురువారం సమ్మె నిర్వహించి మాట్లాడారు. ఎండ్ల తరబడి గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఎన్నికల ముందు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు తెలిపారు. కానీ ఈ ప్రభుత్వంలో కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే ఉందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించక లేకపోతే సమ్మె మొదలుపెడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకలశ్రీశైలం, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యాదగిరి, లక్ష్మీపతి, యాదగిరి గిరి, మైసయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఒకరోజు గ్రామాలలో సఫాయి బంద్, సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. మోటకొండూరు మండల సెంటర్లో నిర్వహించిన సమ్మెలో కల్లూరి మల్లేశం పాల్గొని మాట్లాడారు. అనేక సేవలందిస్తున్న జీపీ కార్మికులను పర్మినెంట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అనంతరం మోటకొండూరు మండల ఎంపీడీవో ఆఫీసులో సీనియర్



బొమ్మలరామారం..

అకౌంటెంట్ జయశ్రీ మేడం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు



మోటకొండూరు..

గోసంగి పరమేష్, బోగారం వీరస్వామి, ఆడెపు ఇస్తారి, కందుల సుదర్శన్, వేముల విటల్, మారబోయిన అశోకు, గిరిబోయిన పెద్దులు, గంధమల్ల మదార్, పానుగంటి లక్ష్మీనరసింహ, పల్లె మనమ్మ, మామిడి కవిత, ఆడెపు శ్రీధర్,యాదయ్య, గంధ మల్ల భాగ్యమ్మ, ఎల్లమ్మ, యాదమ్మ, జహంగీర్, లావణ్య, ఎల్లమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

రామన్నపేట: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోరిగె సోములు, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు సమ్మె సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం సమ్మె నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి రాము, జిపి కార్మికులు ముత్యాల సాయిలు, దండిగా సైదులు, గాదెల్లయ్య, ఉప్పునూతల నరసింహ, జింకలక్ష్మమ్మ, కడారి భాగ్య, బూడిది కలమ్మ, మంచాల రేణుక, బల్గురి చందన, గాదె మంగమ్మ, నకిరేకంటి వసంత, ములకలపల్లి జయమ్మ, అవనిగంటి మహేష్, మేడి రామచంద్రరావు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జీపీ కార్మికులు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. పాలకులు మారినా.. జీపీ కార్మికుల బ్రతుకులు మారలేదన్నారు. కలెక్టర్, కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నాలు చేసిన ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు కొంగర మారయ్య, తెలంగాణ కారోబార్ బిల్ కలెక్టర్ యూనియన్ నాయకులు ముత్యాల చంద్రకాంత్, ఏర్పుల సైదులు, భద్రగోని వెంకటేశం, ఆడెపు కవిత, రాచకొండ కృష్ణ, విజయ, జనగామ లక్ష్మమ్మ, కరంటోతు కోమ, సుక్క మారయ్య, బోడ గాలయ్య పాల్గొన్నారు.

వలిగొండ: ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ సీఐటీయూ వలిగొండ మండలకమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ ముందు గురువారం ఒక్క రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండలకన్వీనర్ తూర్కపల్లి సురేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ జిల్లా నాయకులు ఎడవెల్లి ఎల్లమయ్య మండల నాయకులు సాలయ్య సంతోష, రాములు, నరసింహ, రామ స్వామి పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మంచాల మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సమ్మె నిర్వహించి, అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపిడిఓకి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గడ్డం ఈశ్వర్ నాయకులు కార్మికులు చాంద్ పాషా బాబు ఉపేందర్ గంగయ్య నరసింహ స్వామి జయమ్మ శారద సలీం పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షునిగా 2వసారి శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గురువారం, గడ్డమీద శ్రీనివాస్‌గౌడ్ చోల్లేరు గౌడ సంఘం అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు భువనగిరి సంజీవ, కార్యదర్శిగా కళ్లెం వెంకటేశం, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వడ్లకొండ పెంటయ్య, ఈదులకంటి బిక్షపతి, సీస రామచంద్రయ్య, డొంకెన సత్యనారాయణ, ఆరె బిక్షపతి, గడ్డమీద సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఏవో మాధవికి సత్కారం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలో వ్యవసాయ అధికారిణిగా 12 సంవత్సరాలకు పైగా ఉత్తమ సేవలందిస్తున్న మాధవిని రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ సత్కరించారు. గురువారం రైతు వేదిక భవనంలో రైతుల సమక్షంలో మన సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మహిళా రైతు శోభ, ఏఈఓ లు పాల్గొన్నారు. మాధవి సలహ సూచనల పర్యవేక్షణతో తమకు ఎంతో లాభం కలిగిందని రైతులు ఈ సందర్భంగా ఆమెను కొనియాడారు.

కల్లూరి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం హాజీపూర్ గ్రామంలో మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేశ్, నవీన్ గౌడ్, బీరప్ప, నాయకులు బోనకూర మల్లేష్, కట్ట శ్రీకాంత్, నిరుకొండ రమేష్, జుపల్లి భరత్,రామకృష్ణ, రాజు, బాను, రాజు యాదవ్ పాల్గొన్నారు.

బీర్ల అనితను సత్కరించిన కరాటే బాలు

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి అనిత జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గురువారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల నాయకులు నీరటి బాల నరసయ్య గురువారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు పాండవుల బసవయ్య ఉన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలంలోని కాప్రాయపల్లి గ్రామంలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వయస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో గురువారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు పి శెట్టయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతోమృతి చదగా, పోసాని కుంట గ్రామానికి చెందిన సామ కృష్ణారెడ్డి తల్లి అనారోగ్యంతో మృతిచెందగా, పి శెట్టయ్య, సామ కృష్ణారెడ్డిలను, వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి నాయకులుకోరె బిక్షపతి, కోల సత్తయ్య, పంజాల వెంకటేష్ పాల్గొన్నారు.

లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం పట్టణకేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మయ్యను గజమాలతో సన్మానించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, నాయకులు గుమ్మడి అంజిరెడ్డి, పాశం రఘుపతి, యాట వెంకటేశం, పోలోజు గోవిందాచారి, తడక కోటేశ్వర్, కృష్ణతేజ, బోసి నర్సింహ, గోశిక పాండు, చెరుకు అశోక్‌గౌడ్, దూడల జంగయ్య, సురేందర్‌రెడ్డి, నర్సింహ, గణేశ్, ఉపేంద్రచారి పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే గుర్తింపు

ప్రిన్సిపల్ సెక్రెటరీ కిష్టన్న జెడ్ చోంగు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



సీజన్ వ్యాధుల పట్ల పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ప్రిన్సిపాల్ సెక్రటరీ కిష్టన్న జెడ్ చోంగు అన్నారు కమిషనర్ ఫ్యామిలీ హెల్బర్ ఆర్‌వి కర్నన్ యాదాద్రి భువనగిరి అదునపు కలెక్టర్ గంగాధర్ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చి పేషెంట్లకు వైద్యం అందించి వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో అందించే ఆరోగ్య సేవలను ఆన్లైన్ ఆఫ్ లైన్ వివరాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ ఈఎన్‌టి ఓపి సేవలు అందుబాటులో ఉంచడానికి ప్రణాళికల కోసం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజన్ వ్యాధుల నివారణ అందించే సేవలను పరిశీలించారు జిల్లాలోని హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ కు జిల్లాలో జరుగుచున్న ప్రోగ్రాం లపై రివ్యూ తీసుకొని తగు సూచనలు చేశారు టి.డయాగ్నస్టిక్స్ సేవలు విస్తరించాలని.సూచించారు 24 అవర్స్ లో పేషెంట్ మొబైల్ కు రిపోర్ట్స్ అందుతాయని సూచించారు. డాక్టర్ యశోద మాట్లాడుతూ.. స్పెషలిస్ట్ డాక్టర్స్ లేకపోవడం వల్ల సేవలు అందించలేకపోతున్నామని వివరించారు అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సాయి చోళ మనోహర్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ రాష్ట్ర జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారులు మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి ఎంపీడీవో భాస్కర్ మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి మండల వైద్యాధికారి శ్రావణి సిహెచ్ఓ సూపర్వైజర్లు అరుంధతి శ్రీదేవి శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు గోపాల్ రావు భవాని వాణి నాగమణి కృష్ణవేణి లావణ్య ప్రదీప్ లత పద్మ పాల్గొన్నారు.

ఘనంగా ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్





బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన నాయకుడు డా ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ భువనగిరి మండలం, టౌన్ పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీనివాస్ మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, రాజకీయంగా మరింత ముందుకు సాగలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో యువజన విభాగం ఆధ్వర్యంలో పేషెంట్స్‌కు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం రాయగిరి అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, టౌన్ ప్రెసిడెంట్, కిరణ్ కుమార్, అబ్బాగాని వెంకట్ గౌడ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ గౌడ్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్, సిలివేరు యేసు,కస్తూరి పాండు, సత్యనారాయణ గౌడ్, పోలా ప్రవీణ్ కుమార్ గౌడ్, సిలివేరు మధు,జనగాం మహేష్, బత్కా అశోక్, పల్లెపాటి రవికుమార్ (కొండల్),బాల మల్లేష్,జీన్న నరసింహ,సుభాష్,బొట్టు మల్లేష్, మాకోల శివకుమార్, శ్రీరామ్ శరత్, నీలం భరత్, బిట్కు బిక్షపతిలు పాల్గొన్నారు.

11నుంచి ఆవాజ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 10,11 తేదీల్లో భువనగిరిలో నిర్వహించే ఆవాజ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారిగడ్డలో ఆవాజ్ రాష్ట్రకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషాబాయి, జిల్లా అధ్యక్షులు ఎమ్ఎ.ఇక్బాల్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో మొదటి రోజు ముస్లిమ్ స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ముస్లిమ్ అమరవీరుల ఫోటోలు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించబడ్తాయని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. భారత రాజ్యాంగ హక్కులు-లౌకికవాదం ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్‌డి.గౌస్, ఖమరుద్దీన్, లతీఫ్, నసీర్, అఫ్రోజ్, హమీద్, షరీఫ్, జమీర్, జానీ, ఖలీల్ పాల్గొన్నారు.

పార్టీ నిర్మాణం ద్వారానే ప్రజాసమస్యలు పరిష్కారం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



పార్టీ పటిష్టంగా నిర్మాణం చేసుకోవడం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం చేయించుకునే వీలుంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం సీపీఐ మండల సమితి జనరల్ బాడీ సమావేశం మండల రైతు సంఘం కార్యదర్శి సూర్య సాయిరెడ్డి అధ్యక్షతన మున్సిపల్ పరిధిలోని రేవనపల్లిలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీట్లు కేటాయిస్తుందని ఆలోచనతో ఉండవద్దని కాంగ్రెస్ పార్టీ పొత్తులు లేవన్నారు. పార్టీ పటిష్టంగా ఉంటే వారే ఇస్తారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ నిలుపుకోవడానికి ప్రయత్నిస్తుండగా, పక్క రాష్ట్రమైన ఆంధ్రలో టిడిపి అధికారంలోకి వచ్చినందున తెలంగాణలో సైతం పాగా వేటకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మండల ఇన్చార్జి బోడ సుదర్శన్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిర్మాణాత్మక పార్టీ అని అన్నారు. ప్రజాసంఘాల నిర్మాణ సభలతో పాటు పని విభాగాల సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. పార్టీ శ్రేణులు అలసత్వం వీడి సమయపాలన పాటిస్తూ పార్టీ కోసం చురుకుగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల, పట్టణ కార్య దర్శులు గోడల నాగభూషణ్ గౌడ్, మిర్యాల కృష్ణమూర్తి, గీత పనివార లసంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య గౌడ్ తోపాటు భీమగోని నరసింహ గౌడ్, సర్కంటి సాయి రెడ్డి, ముసునూరి రాములు, సంఘం గణేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా కార్యదర్శి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కేరళ రాష్ట్రం వాయనాడులో కొండ చర్యలు విరిగిపడి వరదల కారణంగా మృతి చెందిన వారి కోసం, స్థానిక సిపిఐ కార్యకర్త అంజయ్య ఇటీవల మృతిచెందగా 2 నిమిషాలు మౌనం పాటించారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



ప్రతి పౌరుడు మొక్కలు నాటడం బాధ్యతగా భావించడమే కాకుండా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యత కాపాడబడడంతో పాటు వర్షాలు కూడా సమృద్ధిగా పడతాయని ఆయన తెలిపారు. అధికారులు నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చూడాలన్నారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకూబ్ భూక్య నాయక్, ఏపీవో వెంకన్న, ఎక్సైజ్ సీఐ బాలాజీ, ఏపిఎం రాంప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, గుత్త నరసింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, పైళ్ల వెంకటరెడ్డి, ఎండి జమీరోద్దీన్, గెగ్గలపల్లి యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-తుర్కపల్లి

గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం మోతీరాం తండా, పల్లెపహాడ్, గొల్లగూడెం, రామోజీ నాయక్ తండాల్లోని అంగన్వాడీ స్కూలు, ప్రాథమిక పాఠశాలలు, పల్లెపాడు హెల్త్ సబ్‌సెంటర్, గ్రామపంచాయతీల సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురికిగుంటలో ఆయిల్ బాల్స్ వేయడం, సీజనల్ వ్యాధుల పట్ల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పీహెచ్ సి డాక్టర్ రుచిరా విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు మనీ ప్రసాద్, ముజీబ్, రోజా, ఏఎన్ఎం కరీంబి, సిహెచ్ఓ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఏఎన్ఎం సుహాసిని, హెల్త్ అసిస్టెంట్ జానీ పాషా ,ఆశా వర్కర్లు వరలక్ష్మి, వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- మండల ప్రత్యేక అధికారి రాజారాం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ కాపాడాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీవో రాములు నాయక్ డాక్టర్ వంశీ కృష్ణ, వైద్య సిబ్బందితో కలిసి ఆయన ఆరోగ్య కేంద్రంలో మొక్కలను నాటి, శ్రమదానం నిర్వహించి పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్ హెల్త్ సూపర్వైజర్లు కర్ణాకర్, సాంబులమ్మ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారంమండలంలోని పల్లెర్ల గ్రామంలోరైతుసంఘం మండల ముఖ్యలనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేటికీ 40 శాతం లోపు రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందనిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపెట్టిన షరుతులను ఎత్తేసి రుణమాఫీకి కావలసిన 31 వేల కోట్ల రూపాయల నిధులనువెంటనేవిడుదలచేయాలని, రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్,రీ షెడ్యూల్ లాంటి నిబంధనలను సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు సంవత్సరానికి 15వేల రూపాయలు రైతు భరోసా కింద వేస్తానని చెప్పినట్లుగా వెంటనే రైతుల ఖాతాలోపదిహేను వేల రూపాయలను జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవృత్తిదారుల మండల కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల నాయకులు నాయని కృష్ణారెడ్డి, నాయిని రాంరెడ్డి, నాయిని యాదిరెడ్డి, గున బోయిన స్వామి, జినుకల బిక్షం, అహ్మద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

మొక్కలు నాటిన డీఎస్పీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీశివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు, శంకర్, సందీప్, సురేష్, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పచ్చదనం పెంచే విధంగా మొక్కలను రక్షించాలని కోరారు. ప్రజలందరూ రేపటి భవిష్యత్తు కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-దేవరకొండ



కేరళ రాష్ట్రం వయనాడు వరద బాధితులకు అండగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,బుడిగె వెంకటేష్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయనాడ్ లో అతివృష్టి వర్షాలతో విపరీతమైన వరదలు రావడంతో వరదల్లో చిక్కుకుపోయి ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు అండగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్, నేర్లపల్లి జై చరణ్, జల్లెల ఇద్దిరాములు, పొట్ల రాకేష్, గోలి శివ, బొంగరల శివయ్య, మాతంగి రాజు, కొర్ర దినేష్ ,పల్వాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు .

బుద్ధదేవ్ ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలి

- జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో మాజీ సభ్యులు బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, సీపీఐ(ఎం) సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూశారని,దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన కోల్‌కతాలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు తుదిశ్వాస విడిచారని చెప్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2004లో ప్రభుత్వ ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన సమరభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారని అన్నారు. 2000 నుంచి 2011 వరకు వరుసగా 11 ఏండ్లపాటు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలందించారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి గా బల్లిగంజ్ ప్రాంతంలోని రెండు చిన్న గదుల ప్రభుత్వ అపార్ట్‌మెంట్‌లో నివసించడం అంటే ఆయన సింపుల్ సిటీకి నిదర్శనమన్నారు. పశ్చిమ బెంగాల్లో వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూసంస్కరణల చట్టాన్ని ఉపయోగించి కొన్ని వేల ఎకరాల భూ పంపిణీలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన మరణం బెంగాల్ పార్టీ తీరనిలోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి రవి నాయక్ భావాండ్ల పాండు వినోద్ నాయక్, నాయకులు కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, పల్లా బిక్షం, లక్ష్మీనారాయణ,వినోద్ నాయక్, వెంకట్ రెడ్డి, ఆశీర్వాదం, బాషా, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు దిగ్గజం బుద్ధదేవ్ భట్టాచార్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
- బుద్ధదేవ్ బట్టాచార్యకు ఘన నివాళులు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



కమ్యూనిస్టు దిగ్గజం నిడారంబరతకు నిదర్శనం పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుద్ధ దేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో రెండు పర్యాయాలుగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. బెంగాల్లో ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పి పేద ప్రజలకు అండదండగా నిలిచారని అన్నారు. కమ్యూనిస్టు దిగ్గజాన్ని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ సిపిఎం నాయకులు బందెల ఎల్లయ్య, వనం రాజు,బోడ భాగ్య, చింతల శివ, ఈర్ల రాహుల్, రాంబాబు, భవాని శంకర్ పాల్గొన్నారు.

రామన్నపేట: అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) కురు వృద్ధుడు బుద్ధదేవ్ బట్టాచార్య ఆశయాల సాదనకు కృషి చెయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ మండల కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళు లర్పించి మాట్లాడారు. దేశంలో సుదీర్ఘ కాలంగా కమ్యూనిస్టు పాలన అందించిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పదకొండు సంవత్సరాలు సుదీర్ఘంగా పని చేసి ప్రజారంజక పాలన అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, బోయిని మల్లేశం, ఇస్తారి పాల్గొన్నారు.

డీపీఆర్‌ను ఆమోదించాలని నేడు సదస్సు

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి ప్రభుత్వం వెంటనే పనులు చేపట్టాలని కోరుతూ నేడు నల్లగొండలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడ్ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3.41 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారని, దాని కింద కొన్ని నిధులు మంజూరు చేసి సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టిరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎదుల్లా రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టీఎంసీ చొప్పున 60 రోజుల పాటు 30 టీఎంసీలు నీటిని తీసుకునే విధంగా డీపీఆర్‌ను అమోదించాలని, పర్యావరణ అనుమతుల గురించి ప్రభుత్వం వెంటనే లేఖ రాసి త్వరగా పనులు ప్రారంభించాలని కోరుతూ నల్లగొండలో జరిగే సదస్సులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి మాట్లాడుతూ మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసే విధంగా అధికారులు, నాయకులు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో జూనియర్ కళాశాల లేకపోవడం విడ్డూరం అని అన్నారు. ఇక్కడ విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడానికి నల్గొండ, నారాయణపురం ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందన్నారు . అధికారులు స్పందించి ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘంజిల్లా నాయకులు మిరియాల భరత్, మండల కార్యదర్శి యాసరాని వంశీకృష్ణ, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ నాయకులు రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన బుద్ధదేవ్ భట్టాచార్య

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ భట్టాచార్య ఉండి ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు భూ పంపిణీ చేశారని నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమయ్యారని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) మాజీ పోలీస్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుద్ధదేవ్ మరణం పార్టీకి, ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు ఒంటిపాక కృష్ణ, లకపాక రాజు, గుడు గుంట్ల బుచ్చు రాములు, ఆది మల్ల శ్రీనివాస్, పుణ్యమూర్తి, లింగయ్య, భృగు మహర్షి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బిక్కి పుల్లయ్య మృతి

- సంతాపం తెలిపిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బిక్కి పుల్లయ్య గురువారం మృతి చెందారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి పుల్లయ్య మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ అనంతుల రాఘవులు సిపిఎం జిల్లా నాయకులు పులుసు సత్యం మండల నాయకులు లుసాము వెంకట్‌రెడ్డి, తోట్ల అచ్చయ్య, కందాల కృష్ణారెడ్డి, తొట్ల లింగయ్య , గజ్జల శ్రీ నివాసరెడ్డి, గజ్జల సాయి రెడ్డి, బొజ్జ శ్రీను, పులుసు జనార్ధన్, బాణాల వెంకటరెడ్డి బాణాల విజయ్ రెడ్డి కూసు పరమేష్ తొట్ల రాములు ఎశమల్ల వెంకటయ్య జటంగి లింగయ్య ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగల అరెస్ట్

- 9 లక్షల రూపాయల నగదు, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, నాలుగు సెల్ ఫోన్స్ స్వాధినం
- వివరాలను వెల్లడించిన ఎస్పీ
- నేరస్తులుఅంతా ఒకే కుటుంబానికి చెందినవారు

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్



గత కొన్ని రోజులుగా నల్గొండ జిల్లాలోని వాడపల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, త్రిపురారం, నిడమనూర్, తిప్పర్తి, నల్గొండ, నకిరేకల్, చిట్యాల పోలీస్ స్టేషన్ ల పరిదిలోని వ్యవసాయ పొలాల వద్ద రైతులు వ్యవసాయ మోటార్ లకు కరెంట్ సప్లయ్ నిమ్మిత్తం ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్ లను దొంగతనం చేస్తున్న ముఠాను పట్టుకున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరస్తుల వివరాలకు వెల్లడించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని వ్యవసాయ పొలాల వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్ లక్ష్యంగా చేసుకొని వాటిని డ్యామేజ్ చేసి అందులో గల కాపర్ వైర్ లను, ఆయిల్ దొంగతనం జరుగుతుందని తెలుసుకున్న ఎస్సై తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో నర్సాపూరం రోడ్డులో ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో వారిని పట్టుకుని విచారించగా నేరాలను ఒప్పుకున్నారని తెలిపారు. నేరస్తులు మెగావత్ రంగానాయక్, జటవత్ ఇమామ్నాయక్, మౌలానా, షేక్ జటవత్ వలి,కేతవత్ సునీల్, గా గుర్తించారు. నేరస్తులు అంత ఒకే కుటుంబానికి చెందినవారని పేర్కొన్నారు. నేరస్తుల నుండి 9 లక్షల రూపాయల నగదు, షిఫ్ట్ డిజైర్ కారు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నేరస్తులు దొంగిలించిన వాటిని హైదరాబాదులోని పాత ఇనుప సామాను వ్యాపారస్తులకు అమ్ముతూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని,నేరస్తులపై 32 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నేరస్తులను పట్టుకోవడం లో చాక చక్యంగా వ్యవహరించిన మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ బాబు, వాడపల్లి ఎస్ ఐ రవి,టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ మహేందర్, సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

8 నెలల తర్వాత ఎమ్మెల్యే క్యాంప్ లోకి ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

8 నెలల తర్వాత ఎమ్మెల్యే క్యాంపులోకి గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించి వెళ్లారు. దేవరకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తన అధికారిక క్యాంప్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పాలబిల్లులను చెల్లించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

గత 60 రోజులుగా పాల బిల్లులను చెల్లించకపోవడంతో పశుపోషణ భారంగా మారిందని మండలంలోని వివిధ గ్రామాల పాల సంఘాల అధ్యక్షులు గురువారం విజయ డెయిరీ యూనిట్ ఇన్‌చార్జ్ గుత్త కుశాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. బిల్లులు చెల్లించక పశువులకు అందించే కాల్షియం, మినరల్ మిక్చర్ సబ్సిడీపై అందించకపోవడం వలన పాల దిగుబడి తగ్గిందని, దీనివలన పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాదు మల్లారెడ్డి, వెంపటి అశోక్, జువ్వగాని లచ్చయ్య, పబ్బు మచ్చగిరి, పల్సం స్వామి, పిన్నింటి సుధాకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, గొర్ల వెంకటేష్, తుమ్మల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను తరిమి కొడదాం

నవతెలంగాణ -భువనగిరి అర్బన్

దేశంలో మాదకద్రవ్యాలను నిర్మూలించి యువతరాన్ని కాపాడాలని భువనగిరి పట్టణ ఎస్సై లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలతో విద్యార్థులు యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి వనం రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల లావుడియా రాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుకుట్ల శివాని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, గోదా సంపత్, లెక్చరర్స్ గీత పాల్గొన్నారు.

చినుకు పడితే.. చిత్తడే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో చినుకు పడితే చాలు రోడ్డుకి ఇరువైపులా అంతా చిత్తడి చిత్తడిగా మారిపోతుంది. ఆలేరు పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుండి రోడ్డుకు ఇరువైపులా వర్షపు నీరు నిలవకుండా మట్టి పోస్తున్నప్పటికీ, వర్షం కురిసినప్పుడు వర్షం నీరు వెళ్లేలా, సరైన ప్రణాళిక లేకపోవడంతో రోడ్డుకిరువైపులా వర్షం నీరు నిలిచి వాహనదారులకు పాదచారులకు ఇబ్బందిగా మారుతుంది. పట్టణంలో బుధవారం ఉదయం కురిసిన వర్షానికి పోస్ట్ ఆఫీస్ వద్ద, శివ ఆలయం రోడ్ ,మెయిన్ రోడ్ లో పలుచోట్ల వర్షం నీరు నిలిచిపోయింది. వర్షం నీరు నిలిచిన కారణంగా పాదాచారులకు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మాణం జరిగినప్పుడే, వర్షం నీరు వెళ్లేలా తగు ప్రణాళిక రూపొందించి పనులు చేసినట్లయితే వర్షం నీరు నిలిచి ఉండేది కాదు. పురపాలక సంఘ అధికారులు పాలకులు కలగజేసుకొని వర్షం పడితే వర్షం నీరు మురికి కాలువలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన కలిపించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



పాఠశాలలో విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన కలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.గురువారం స్థానిక 1,9,14 వార్డులలో ఏర్పాటుచేసిన స్వచ్ఛతను- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు వీధి కుక్కల సంతాన నిర్మూలన, సీజనల్ వ్యాధుల అవగాహన సదస్సుల కార్యక్రమాలో హాజరై ఆమె మాట్లాడారు.వార్డులలో ప్రజలు ఇంటి పరిసరాలలో దోమల నివారణ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.వర్షపు నీటిపై దోమల లారా నివారణకు ఆయిల్ బాల్స్‌ను మున్సిపాలిటీ పరంగా ఉపయోగించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆమె 9వ వార్డులో గల ప్రాథమిక పాఠశాల పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ వేసి వార్డులో గల వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేశారు. కాలువలలో దోమల మందు స్ప్రే చేశారు. 1వ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో పిల్లలకు ,వార్డులోని మహిళలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు కల్పించి ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు.14వ వార్డు కౌన్సిలర్ పగిళ్ల సుమీల రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో నిలువ ఉన్న వర్షపు నీరు పై దోమల లారా నిల్వ ఉండకుండా ఆయిల్ బాల్స్ వేశారు. వీధి కుక్కల సంతానాన్ని నిర్మూలించుటకు చేసే ఆపరేషన్ రూమ్ తో పాటు వ్యాక్సిన్ డంపింగ్ యార్డ్ ,తడి చెత్త ద్వారా తయారు చేసే సేంద్రియ ఎరువును ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ సుమంత్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, టీఎంసీ శ్వేత,వార్డ్ ఆఫీసర్లు, వార్డు జవాన్లు శ్రీనివాస్, శానిటేషన్ సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు వార్డు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పానగల్ రిజర్వాయర్ నుంచి డి-39 కాలువకు నీటి విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పానగల్ రిజర్వాయర్ నుంచి డి-39 కాల్వకు గురువారం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ డీఈ ఆంజనేయస్వామి మాట్లాడుతూ పానగల్ రిజర్వాయర్ నుంచి డిస్ట్రిబ్యూటర్ కాలువల ద్వారా గ్రామాలలో చెరువులను నింపడం జరు గుతుందని తెలిపారు. చెరువులను నింపడం ద్వారా గ్రామాలలో సాగు తాగునీటి సమస్య పరి ష్కారమవుతుందని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య లు మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కాలువలలో పూడిక, కంపచెట్లు ఉండడంతో రైతులు ఈ సమస్యను ఇటీవల మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా పూడికతీత పనులను చేపట్టడం జరిగిందని పేర్కొ న్నారు.ఈ పూడికతీతతో కా లువల చివరి భూముల వరకు రైతులకు సాగునీరు అందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగు,తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ హలీం, ఖాజీరామారం మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గురువారం మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన పోలగోని యాదయ్య మారయ్య 48000,పోలగోని ప్రసాద్ సత్యనారాయణ18000, గొడ్డేటి వెంకటయ్య 36000, దంటు లక్ష్మమ్మ దంటు శేఖర్ -31000, ముద్దం వెంకటయ్య రామస్వామి 42000, ఇరగోని శ్రీను, ముత్యాలు-21000లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస ఆధ్వర్యంలో పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కా కుల వరం అశోక్‌రెడ్డి, మాడెంజంగయ్య, జమ్ముల వెంకటేష్, ఎలువేరు యాదయ్య, ఆకారపు శ్రీను, గ్యార వెంకటేష్, పోలె చిన్న పెద్దయ్య, దండేటి కార్నాగార్జున్, మాడెంశంకర్, వనపర్తి సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం పరిశీలన

నవతెలంగాణ-హాలియా

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర హాలియా మున్సిపాలిటీలో జరిగే కార్యక్రమాలను పరిశీలించారు..అనంతరం ఆయన స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే స్కూల్ నందు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులకు డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణ , వీధి కుక్కల బెడద పై అవగాహన కల్పించారు. అదేవిధంగా వ్యక్తి గత శుభ్రత ఉంటే వ్యాధులను అరికట్టవచ్చునని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మునవర్ అలీ, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ రవికుమార్, వసంత కుమార్, రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్లు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-గుండాల

దేవాదుల ఎత్తిపోతలు ప్రారంభించి గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ జలకుమారి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తూ భద్రాచలం, రాజమండ్రి మీదుగా వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా సముద్రంలో కలుస్తున్నవి కావున రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్లు నింపి గుండాల మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలువల కోసం భూములు కోల్పోయిన 110 మంది రైతులకు గాను 92 ఎకరాలకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, కోర్టుకు వెళ్లిన రైతులతో రాష్ట్ర ప్రభుత్వం శాంతియుతంగా చర్చలు జరిపి సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్యసీపీఐ(ఎం) గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,ఎండి ఖలీల్,డి స్వామి, యన్ యాదయ్య, సాయిలు, నర్సింహ్మ పాల్గొన్నారు.


ప్రజలను భాగస్వామ్యం చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

స్వచ్ఛదనం-పచ్చదనంలో స్వయం సహాయక సంఘాలతో పాటు ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులచే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణాల్లో అధిక సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ,పట్టణ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్, పట్టణ కౌన్సిలర్లు వడ్త్య దేవేందర్ నాయక్, సైదులు, శ్రీనయ్య శ్రీశైలం యాదవ్, కిన్నెర హరికృష్ణ, ఉమేర్, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఈ ఈ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

నవతెలంగాణ-నాంపల్లి



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఏ ఈ ఈ ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన నాంపల్లి మండలంలోని ఆకులపల్లి సుధాకర్, బొంత శ్రీను, కన్నె బోయిన గోపాలకృష్ణ, జక్కుల రమేష్‌లను స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణ కుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త శ్రీహరి, స్వేరో నాయకులు మధు, రాంబాబు, టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

12 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.12లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఏర్పుల యాదగిరి ఆధ్వర్యంలో డిప్యూటీ తహశిల్దార్ అర్షద్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఇందిరమ్మ పక్క ఇళ్ల పథకం ద్వారా ఇందులేని ప్రతి ఎస్సీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం 6 లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గాధరి జంగయ్య, సెల్ కార్యదర్శి వెన్నమ్ శేఖర్,జిల్లా నాయకులు మసాని సైదులు,బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీశైలం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్, నిలా కార్తీక్, శీరమోని రాజు,గంగల వెనకట్య,మొగిలమోని మల్లేష్,గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై వెంకన్నకు సన్మానం

నవతెలంగాణ-చండూరు



చండూరు మండలానికి నూ తనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎన్ వెం కన్నను గురువారం టీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, భూతరాజు శ్రీహరి , సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, బొబ్బిలి శివ, సోమశంకర్, కటిక నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నవ తెలంగాణ- సూర్యాపేట

పర్యావరణ పరి రక్షణ అందరి బాధ్యత అని యస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల అడవుల వృద్ధి పెరుగుతుందని, కాలుష్యం నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్.ఐ నారాయణ రాజు, డి.సి.ఆర్.బి సిఐ పాండరి, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నవ తెలంగాణ- త్రిపురారం



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జెడ్పీసీఈఓ ప్రేమ్ కరన్ రెడ్డి, పీడీ రాజ్ కుమారు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులకు, యువతకు తమ పరిసరాలు, పాఠశాల ఆవరణ ను పరి శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. పర్యావరణం ను కలుషితం కాకుండా చూడాలని, సమాజం లో ప్లాస్టిక్ కవర్, బాటిల్స్ వాడడం వల్ల నష్టాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, త్రిపురారం కార్యదర్శి రాజేందర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ


చండూరు

నవతెలంగాణ - చండూరు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సపాయి బంద్ (ఒకరోజు సమ్మె) చండూరు గట్టుప్పల్ మండలాల కార్మికులు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు సమ్మె చేశారు. ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,752 పంచాయతీలలో సుమారు 60 వేల మంది కార్మికుల గ్రామాల పారిశుధ్య నిర్వహణ వీధిలైట్లు,పన్నుల వసూలు పల్లెలను పచ్చదనంగా ఉంచడంలో ఒక ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. 90శాతం పైగా కార్మికులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు సంబంధించిన పేదలని అతి తక్కువ వేతనాలతో 30 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నారని తెలిపారు. కనీస వేతన చట్టం ప్రకారం 26 వేల వేతనం ఇవ్వాలని, అర్హత కలిగిన కార్మికులను పర్మినెట్ చేయాలని, బిల్ కలెక్టర్ కారోబార్ల స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని, ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా అతీగతి లేకుండా పోయిందని విమర్శించారు. రాబోయే కాలంలో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఒక్కరోజు సమ్మె కాదు అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, సిఐటియు నాయకులు చిట్టిమల్ల లింగయ్య, నాయకులు చండూరు మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్ నాయకులు వెంకటాచారి ,లక్ష్మణ్, కృష్ణయ్య, పుష్పలత, నగేష్, మహేందర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని సీపీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాల పేరుతో విడుదల చేసిన రూపాయలు150,57,59,500 గ్రాంట్‌ను కార్మికులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఎండి గౌ సుద్దీన్, ఎం. ఎల్లయ్య, ఎన్. నరసింహ, వి సతీష్, కే బుచ్చి రాములు, యాదమ్మ, ఎం కమలమ్మ, ఎం. లింగమ్మ,, మల్లమ్మ, శంకరమ్మ ఎం. లక్ష్మమ్మ, డి. ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ ఉద్యోగుల కార్మికుల సమస్యలను పరిష్కచరించాలని గురువారంతిప్పర్తి మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. ఈ సమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెంబిక్షం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాస చారి, ఖలీల్, యాదయ్య, సైదులు, బీక్షం, సమేలు, పరశురాములు, గణేష్, చంద్రయ్య, అంజయ్య, వెంకటమ్మ, పరమేష్, నరేష్, లింగయ్య, వెంకన్న, గోపి, నర్సింహ, మరియమ్మ, పద్మ, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, కార్మికుల ప్రాణాలను హరిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు నలగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నల్లగొండ మండల కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు


నల్లగొండ

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామాలలో సఫాయి బందు చేసి గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతామని, అర్హత కలిగిన బిల్ కలెక్టర్లను, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తిస్తామని, కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామని, అందరిని పర్మినెంట్ చేస్తామని, గ్రామపంచాయతీ కార్మికులను కూడాపిఆర్సి లో చేర్చుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల సహాయ కార్యదర్శి వడ్డేగానీ యాదయ్య, పోలే బిక్షం, బక్కతోళ్ళ రేణుక, లింగమ్మ, ఏనుగు వాణి, దున్న అనిల్ కుమార్, పెరిక రాంబాబు, బోగరి సైదులు, మేకల నరసింహ, భద్రయ్య రాములు, శంకర్, భద్రమ్మ, అలివేలు, సైదమ్మ అరుణ, మామిడి నరసింహ, నాగయ్య శ్రీను శ్రీకాంత్, కిరణ్ కుమార్, లింగయ్య, సాయి, యాదయ్య నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గురువారం గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల రాష్ట్రవ్యాప్త ఒక్కరోజు సపాయి కార్మికులు ఎంపీడీ ఓ కార్యాలయంలో సమ్మె చేశారు. సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకుడు బషీర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించి కనీస వేతనం 26,000 చెల్లించాలని కోరారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

మర్రిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు నిర్వహించిన సమ్మెలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని,పెండింగ్ వేతనాలు అమలు చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఒట్టిపల్లి హనుమంతు,ఊరు పక్క లింగయ్య,పెరుమాండ్ల మంజుల,పోలేపల్లి రాములు,ఒంపు ముత్తమ్మ,సిలువేరు మహేష్,మైలారం నరసింహ, ఐతపాక పద్మ, ఎడ్ల నరసింహ,ఆవుల ముత్తయ్య, పోతురాజు కృష్ణయ్య, ఎడ్ల రమణ, గ్యార దుర్గమ్మ, ఊరు పక్క వెంకటయ్య, గ్యార యాదగిరి, లాలూ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సీఐటీయూమండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు . గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రెడ్డిమల్ల యాదగిరి, ఎర్రగోని లింగయ్య, నూకల పెద్దమ్మ, ఎర్ర అరుణ, జలంధర్, వంపు యాదయ్య, దండు శంకర్, అండాలు, సంపూర్ణ, లింగయ్య,


నాంపల్లి

జీడిమెట్ల లక్ష్మయ్య సింగపంగా నగేష్, జీడిమెట్ల యాదయ్య, శోభన్ బాబు, స్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: గ్రామపంచాయతీ కార్మికులు తమకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించి వారికి కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్ , వెంకటయ్య, గణేష్, జగాల్ రెడ్డి, ఎల్లయ్య మరియమ్మ, నాగరాజు, బాల్కోటి, లక్ష్మి య్య జిల్లా నరసింహ, ఊశయ్య, శ్రీశైలం, అరుణ, ఎంకమ్మ, సులోచన, రావులమ్మ, యాదయ్య, రవి, శేఖర్, జుంకీలాల్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో


నకిరేకల్

కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు పనులు బంద్ చేసి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాంటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్, పంచాయతీ కార్మికులు పల్చ సైదులు, ఏ వెంకన్న, బి శ్రీనివాసులు, సోమయ్య, విమల, అలివేలు పాల్గొన్నారు.

కేతెపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల మల్టీ పరస్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మె నిర్వహించారు . ఈ సమ్మెలోఆయన మాట్లాడుతూ ఉద్యోగం పర్మనెంట్ చేయాలని, ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ చేయించాలని, గ్రామపంచాయతీ కార్మికుల యొక్క బాధలు తీర్చడం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంధమల్ల ఆశీర్వాదం ముక్కాల వెంకటేష్ వంటల లింగయ్య జానయ్య రజిత ఆరోగ్యమ్మ వెంకటమ్మ లచ్చుమ్మ పాల్గొన్నారు.

కట్టంగూర్ : సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు మాట్లాడారు . కార్మికులకు కనీస వేతనమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్ పొడిచేటి సులోచన, జిల్లా కమిటీ సభ్యులు కాసర్ల స్వప్న, కత్తుల రామలింగయ్య, మండల కమిటీ సభ్యులు పున్నంరాజు వెంకన్న, కారింగు మల్లేష్, బండారు మధు పుల్లిగిల్ల లింగస్వామి, ఉట్కూరి పార్వతమ్మ, ఆకుల రమేష్, భాగ్యరేఖ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులపై సర్కార్ కపట ప్రేమ

- వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు



నవతెలంగాణ-కోదాడరూరల్

సమాజంలో 70శాతం ఉన్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపటప్రేమ చూపుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు విమర్శించారు. గురువారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు కనీస వేతన చట్టం అమలుపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయంలో కూలీ రెట్ల పెంపు కోసం కూలీలు కూలిపోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సోమ పంగు జానయ్య అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం(బికేయంయు) జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, నవతెలంగాణ ఉమ్మడి నల్గొండ జిల్లా మేనేజర్ పుప్పాల మట్టయ్య, తెలుగుదేశం రైతు విభాగం నాయకులు చాపల శ్రీను, దళిత కవి బచ్చల కూర జార్జి ,బీసీ సంఘం నాయకులు బత్తుల ఉపేందర్ ,35వ వార్డు కౌన్సిలర్ మేదర లలిత, ప్రముఖ వైద్యులు డాక్టర్ సూర్య నారాయణ, ఎల్‌హెచ్‌పిహెచ్ నాయకులు రాజు నాయక్, రవి నాయక్ డివైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి జిల్లపల్లి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు జంగపల్లి సాయి, కాంగ్రెస్ నాయకులు గంధం పాండు, పంది తిరపయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంపతి వెంకన్న, నవతెలంగాణ బుక్ హౌస్ కోఆర్డినేటర్ రఘువరన్, పురుషోత్తం పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్



సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా 2000 నుంచి 2011 వరకు మచ్చలేని పాలన అందించారన్నారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను, ఎలక సోమయ్య, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి, పిల్లలమర్రి వెంకన్న, లక్కమల రత్నం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ- తుంగతుర్తి



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతాయని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రియదర్శిని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ మౌనిక హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న నరసింహ చారి ఏఎన్ఎంలు భారతీ, శైలజ ఉపాధ్యాయులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో కళాకారుల బృందం టీం లీడర్ నిర్మల, సభ్యులు బిక్షపతి, రాములు, శ్రవణ్, ప్రియాంక ,ఇందిర పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ -చిట్యాల

మండలంలోని సుంకెనపల్లి గ్రామం లో గురువారం రోజున బదిలి పై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య ఉపాధ్యాయురాలు శ్రావణిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా మన పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులకు విద్యను బోధించరన్నారు. విద్యార్థుల, గ్రామస్తుల సహకారం తో పాఠశాలను చాల అభివృద్ధి చేశారని, పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడానికి వారు చేసిన కృషిని గుర్తుచేసుకోవడం జరిగింది. అనంతరం కొత్తగా వచ్చిన ఉపాధ్యాయురాలు వాణి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య లను ఘనంగా శాలువ తో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి, ,అక్షర కళాభారతి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు బాతరాజు రవీందర్, మాజీ విద్య కమిటి చైర్మన్ ఆవుల లింగస్వామి, యాకారి నరేందర్, విద్య వాలంటీర్ రాధిక,అంగన్వాడీ టీచర్స్ భాగ్యమ్మ రజిత, ఆశ వర్కర్స్, సంధ్య, సుజాత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పశువైద్యశాలలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని పశువైద్యశాలను జిల్లా పశువైద్య, పశు సంవర్థక అధికారి డా. బి శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలను సందర్శించి భవనం పాతపడి పెచ్చులూడుతూ, వీగిపోయిన కిటికీలతో వర్షానికి కురుస్తున్న పాత బిల్డింగ్ మార్చడానికి ప్రయత్నం చెయ్యాలని స్థానికి అసిస్టెంట్ డైరెక్టర్‌కి సూచించారు. అలాగే ముసురు వాతావరణం వలన సన్న జీవాలు శ్వాసకోశ వ్యాధులు కాలిపుండ్లతో ఇబ్బంది పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా పశువైద్యశాల ప్రాంగణంలో మొక్క నాటి నాటిన అన్ని మొక్కలు పెద్దయ్యేంతవరకు సంరక్షించాలని సూచించారు. అనంతరం పశు సంవర్ధక అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ హెడ్ మాస్టర్ సత్తు నాగేశ్వరరావు, సిబ్బంది రాజు, చంద్రకళ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చిలుకూరు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామానికి చెందిన జిలకర రమేష్(45) 15 సంవత్సరాల క్రితం భార్యని ముగ్గురు పిల్లల్ని వదిలి మండలంలోని బేతవోలు గ్రామంలో రూమ్ అద్దెకు తీసుకొని జెసిబి డ్రైవర్‌గా పని చేస్తూనాడు. గురువారం ఉదయం ఎంతకీ తలుపులు తీయకపోవడం అనుమానం వచ్చిన ఓనరు కిటికీలోంచి చూడగా ఇంట్లో ఉన్న దుగలానికి ఉరి వేసుకుని ఉన్నాడు. వెంటనే చుట్టుపక్క వారిని సంప్రదించి చిలుకూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చిలుకూరు ఎస్సై సరవి రాంబాబు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నాంపల్లి



టీ.ఎస్.యు.టి.ఎఫ్ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి ,పసునూరు, మోడల్ స్కూలు, పెద్దాపురం తుంగపాడు మొదలైన పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను యు.టీ.ఎఫ్ సభ్యులుగా చేర్పుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గేర నరసింహ గారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని కోరారు. గత నెలలో జరిగిన ఎస్జీటీ బదిలీలలో ప్రభుత్వం అప్రకటిత రేషనలైజేషన్ అమలు చేసినది, తద్వారా ప్రస్తుతం పిల్లలు ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వ బడుల మీద నమ్మకంతో చేరిన విద్యార్థులకు విద్యా బోధన సంకట స్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో స్థానిక సంస్థలకు పారిశుధ్య పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలలను శుభ్రపరచక పోవడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపం కనిపిస్తున్నదని ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను వెంటనే నియమించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న చోట అదనపు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి ఉపాధ్యాయ పోస్టులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బందికి మినిమం స్కేల్ వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీఎంబర్స్మెంట్, జీ.పి.ఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, మండల బాధ్యులు జింకల సత్యనారాయణ, వెంకన్న, యాదయ్య, కొండమీది కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆర్టికల్ 341కి విరుద్ధం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కి విరుద్ధమని మాల ప్రజా సంఘాల ఐకాస చైర్మన్ జి.చెన్నయ్య ఆరోపించారు. ఢిల్లీ జంతర్మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తీర్పుతో మాల, ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, తీర్పుపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ఈ ధర్నాలో నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు కామ అనిత, నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనిక వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అంగరాజు స్వర్ణలత, యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లలిత పాల్గొన్నారు.

బెతెల్ న్యూ లైఫ్ చర్చి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మర్రిగూడ

బేతేల్ న్యూ లైఫ్ చర్చ్ వారి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కుదాభక్షపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు బి కృపాదనం ,రేవరెండ్ కిరణ్ జయరాజ్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,ఆర్థికంగా చితికి పోతూ వారి ఆరోగ్యాలను కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి ఉచిత వైద్య శిబిరం ఎంతో సహకారంగా తోడ్పాటుగా ఉంటుందన్నారు.వైద్య శిబిరంలో ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యులు అవసరమైన మందులు అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇస్కిల్ల యాదగిరి,బూడిద జాన్సన్,సిరిపంగి శ్రీనివాస్ బిస్కీల మహేందర్,తదితరులు,పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్ కోసం దరకాస్తు చేసుకోవాలి..ప్రిన్సిపాల్ ఐలయ్య

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కొరకు ఆగస్ట్ 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు అప్లికేషన్ లు తీసుకోవడం జరుగుతుందని 24వ తేది బుధవారం రోజు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని దీని కోసం ఒరిజినల్ సర్టిఫికెట్ తో 2024లో పాలిసెట్ రాసిన విద్యార్థులు మరియు పదవ తరగతి తత్సమానమైన కోర్సులు చదివిన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థిని,విద్యార్థులు బంగారు భవిష్యత్తు కలిగిననటువంటి డిప్లొమా ఇంజనీరింగ్ లో సీటు పొందుటకు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నూతనంగా హోమం చేసి ప్రారంభించిన శుభ సందర్భంగా గురువారం కొండమల్లేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మూడవత్ మంగ్య నాయక్, సుధాకర్, బీమ్ సింగ్, పాండు నాయక్, సురేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

పదవ తరగతి పాసై వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టి ఓ ఎస్ ఎస్)ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు గురువారం అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఆసక్తి, అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందాలని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్, సహాయ కో ఆర్డినేటర్లు జి. మోహన్ రావు, ఎస్. శ్రీనివాస్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని వెంటనే అడ్మిషన్లు తీసుకొని కోర్సులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో, టీసీ, కులధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, ఫోటో తో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని లేదా 9949638393, 9160389007 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

13న మాదిగల విజయ దండోరా

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి హైదరాబాదు గడ్డపై మొదటిసారి అడుగుపెడుతున్న సామాజిక ఉద్యమ నేత కృష్ణమ్మాదిగకు స్వాగతం పలికేందుకు ఈనెల 13 మాదిగల విజయ దండోరా నిర్వహిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల ఫోరం రం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. గత 30 ఏళ్లుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణ ను కృష్ణ మాదిగ సాధించారని పేర్కొన్నారు. విజయోత్సవంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్న వేళ గతంలో మూడు పెన్నడు జరగని విధంగా భవిష్యత్తులో మరో 10 ఏళ్ల పాటు కూడా ఎవరు చేయలేని విధంగా స్వాగతం పలకాలని మాదిగలను కోరారు. ఊరంతా కదిలి, ఉప్పెనగ మారి రాజధానికి రావాలని పిలుపునిచ్చారు. మాదిగలను హైదరాబాద్ కు తరలించే క్రమంలో ప్రతి జర్నలిస్టు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉన్న సుమారు 4000 మంది మాదిగ జర్నలిస్టులంతా ఎట్టి పరిస్థితుల్లో కూడా తమ కుటుంబ సభ్యులతో సహ రాష్ట్ర రాజధానికి తరలిరావాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాలకులు వెంటనే అమలు చేసేలా మాదిగల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

తహశీల్దార్ కార్యాలయంలో ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండు చేస్తూ మండల బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు దాసరి నాగరాజు అధ్యక్షతన తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల మహాసభలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ లకు సామజిక, ఆర్థిక,న్యాయ,విద్యా,ఉద్యోగ, రిజర్వేషన్ల,గృహ,ఆస్తి పరంగా అన్నింటికీ సమానంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కొత్త ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది తొమ్మిది నెలలు కావొస్తున్నా ఇంతవరకు ఉలుకు లేదు పలుకు లేదు అని వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహ,ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దాసరి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి ఇటికాల జాన్ రెడ్డి, మండల సోషల్ మీడియా మరియు బీజేవైఎం అధ్యక్షులు దారమళ్ళ నాగరాజు, జిల్లా నాయకులు బంటు గిరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి వితరణ

నవతెలంగాణ-చండూరు

చండూరు పట్టణానికి చెందిన పాంపాటి మాణిక్యమ్మ పెద్ద హనుమంతు దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు అమెరికాకు చెందిన పాంపాటి విద్యాసాగర్ ఆర్థిక సహాయం చేయగా, పాంపాటి భాస్కర్ చండూరు ఉన్నత పాఠశాలకు 25 వేల విలువ చేసే క్రీడా సామగ్రిని నేడు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చండూర్ హైస్కూల్ క్రీడా పోటీలను పాంపాటి భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాంపాటి భాస్కర్, పాంపాటి శ్రవణ్ కుమార్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు బావండ్ల వీరేశం, మద్దోజు సుధీర్ బాబు, బి.సైదులు, ఎ.రాజు, మజీద్,గంట వెంకటేష్,రాపోలు యాదగిరి, పి.యాదయ్య, వెంకట్ రెడ్డి, కే.సతీష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో స్వచ్ఛత కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి సెక్టార్ నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని బెట్టేలతండ అంగన్వాడీ కేంద్రంలో గురువారం అనుముల ఐసీడీఎస్ సూపర్ వైజర్ గౌసియా బేగం, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరోజ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించి పరిశుభ్రతపై గర్భిణీలకు, బాలింతలకు, గ్రామ ప్రజలకు వగాహన కల్పించి అంగన్వాడీ కేంద్రం పరిసరాల లోఉన్న చెత్త, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈసందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ అపరిశుభ్రత వల్ల కలిగే దుష్ఫలితాలవల్ల అంటు రోగాలు సోకే ప్రమాదం వున్నందున మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంగన్వాడీ ఆయా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందచేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని టాకా రోడ్డులో పేద కుటుంబానికి చెందిన జీవన్‌సింగ్ ఇల్లు తాత్కాలికంగా కూలడంతో విశ్వానవరిచర్య ప్రార్థన మందిరం నిర్వాహకులు ధీరావల్ హన్యానాయక్ గురువారం ఇంటి మరమ్మతుల కోసం బాధితుడికి ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో రమాబాయి,రాములు, శ్రీనివాస్, రాకేష్, రాంజి తదితరులు పాల్గొన్నారు.

గుండగోని గోపాల్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన గుండగోని గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన దశదినకర్మ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు లలో 2024-25 సంవత్సరానికి ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు నేటి నుండి ఈ నెల 11 వరకు స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు పర్సనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ సీటు పొందినవారు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు చెల్లించి తమ అడ్మిషన్ పొందాలని తెలిపారు. దరకాస్తు ఫారం, పూర్తి వివరాల కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను నేరుగా సంప్రదించాలని తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

ఓపెన్ టెన్త్, ఇంటర్లలో చేరేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు వెల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను వాసులు, ఓపెన్ టెన్త్ ఇంటర్ కోఆర్డినేటర్ గవ్వ హిమవంతరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండ లంలోని వెల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. పదవ తరగతి లో ప్రవేశ నికి 14ఏళ్లు, ఇంటర్లో ప్రవేశానికి 15 ఏళ్లు నిం డి ఉండాలని తెలిపారు. పదో తరగతి వారు రికార్డ్ సీటు, ఆధార్ కార్డులతో పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఇంటర్ అభ్యర్థులు పదో తరగతి మెమో, టీసీ, ఆధార్ కార్డు ఫోటోలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8919350463, 99085 45764 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణానికి చెందిన పేరూరి అశోక్ ధర్మపత్ని జ్యోతి దంపతులు మట్టపల్లి దేవస్థానం వద్ద ఆర్యవైశ్య సత్రంలో నిర్మిస్తున్న కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణానికి వారి తల్లిదండ్రులు నరేంద్రుని రామయ్య బుచ్చమాంబ దంపతులకు జ్ఞాపకార్థం రూ.5,01,116 విరాళాన్ని దేవాలయ నిర్మాణ కమిటీకి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు అశోక్ జ్యోతి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మట్టపల్లి ఆర్యవైశ్య సంఘం సత్రం ప్రధాన కార్యదర్శి గెల్లి విద్యాసాగర్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు ముత్తయ్య ఉన్నారు.

దొండపాడులో పారిశుధ్య పనులు

● నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-చింతలపాలెం

గురువారం నవతెలంగాణ పత్రికలో వచ్చిన 'ప్రత్యేక పాలనలో పడకేసిన పారిశుధ్యం' కథనానికి స్పందన అధికారులు స్పందించారు. దొండపాడు గ్రామంలోని ఆదర్శ కాలనీలో ప్రధాన రహదారి జలమయమై నడవడానికి ఇబ్బందిగా ఉందని నీటిని తొలగించే ప్రయత్నం చేశారని, పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ చేసినట్టు పంచాయతీ కార్యదర్శి సైదులు తెలిపారు. మండల కేంద్రంలో హైస్కూల్ పక్కన డ్రైనేజీని శుభ్ర పరిచారు. అధికారులు స్పందించడం పట్ల గ్రామస్తుడు శివ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని అడ్లూరు గ్రామంలో జ్వరాలు వస్తున్నాయన్న సమాచారం తో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించి .గ్రామ ప్రజలందరికీ పరీక్షలు చేసి తగిన విధంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఇంటి తో పాటు,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమల వల్ల డెంగ్యూ, మలేరియా తదిత వ్యాధులు స్తాయన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అడ్లూరు స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటరు. ఈ కార్యక్రమం ఎంపీవో , పంచాయితీ కార్యదర్శి నరేందర్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరైన రోడ్లు లేక విద్యార్థుల అవస్థలు

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం లేక పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల బజారులు మరీ అధ్వాన్నంగా తయారయ్యాయి. అధికారులు స్పందించి వెంటనే విద్యార్థుల కష్టాలకు పరిష్కారం చూపాలని విద్యార్థులు, తల్లితండ్రులు కోరుతున్నారు.

పోలీసుల దాడిని నిరసిస్తూ న్యాయవాదులు ర్యాలీ

నవతెలంగాణ-కోదాడరూరల్

జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని బర్ అసోసియేషన్ నాయకులు గురువారం స్థానిక కోర్ట్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ఆర్ కె మూర్తి మాట్లాడుతూ మహిళా న్యాయవాది అని కూడా చూడకుండా పోలీసులు ఆమెపై దాడికి పాల్పడడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్,ఎస్ కే నాగులపాషా, నవీన్, హేమలత, బాదే దుర్గ, న్యాయవాదులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వెల్మగూడెం ఉన్నత పాఠశాలలో మండల ప్రజా పరిషత్ ఎంపీడీఓ ఉమాదేవి పాఠశాలలో గడ్డిమొక్కలు తొలగించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి స్వచ్ఛత కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పర్యావరణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ముంతాజ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వసంతకుమార్, హిమవంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామంజిరెడ్డి,వెంకటయ్య, చైర్మన్ లక్ష్మి సురేందర్ సెక్రటరీ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ నిరంతర పోరాటం

నవతెలంగాణ-చిలుకూరు

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడేది ఎస్టీయూ సంఘం మాత్రమేనని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, ఒరుగంటి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఎస్‌టీయూ అధ్యక్షులుగా నాగిరెడ్డి అంకిరెడ్డిని ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన అంకిరెడ్డి మాట్లాడారు. అంకిరెడ్డి ఎన్నిక పట్ల జిల్లా మండల నాయకులు గుండు ఆదినారాయణ పుట్టపాక నరసింహారావు కంపసాటి కృష్ణ శ్యాంసుందర్ దొంగరి శ్రీనివాస్ గుండు లక్ష్మయ్య దొంగరి వీరబాబు ముదిగొండ సురేష్ కాశీనాథ్ రఘునాయక్ బాల బోయిన పవన్ కొండ రామాంజనేయులు కస్తూరి అప్పారావు పి రామ్మూర్తి గురువారెడ్డి పాపారావు కొండా ధనమూర్తి కొండ ఎర్రబాబు అభినందనలు తెలిపారు.

డిండి ఎత్తిపోతల పథకం నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మునుగోడు

కరువు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు,తాగునీరు అందించేందుకు చేపట్టిన పాలమూరు , రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం పనులు నిర్ణీత కాలంలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలోని సుమారు 3.61 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు 2015లో జీ.వో. 107 విడుదల చేసినప్పటికీ గత ప్రభుత్వం డిటైల్స్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్)ను ఆమోదించకుండా,పర్యావరణ అనుమతులు తీసుకురాలేకపోవడంతో జాప్యం జరిగి ఈప్రాజెక్టు విషయంలో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి బడ్జెట్ లోనే ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ 300 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ డిపిఆర్ ఆమోదం, పర్యావరణ అనుమతులు తీసుకొని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి సురిగి చలపతి అధ్యక్షత వహించగా జిల్లా కార్యవర్గ సభ్యులు బలుగూరి నరసింహ గురిజా రామచంద్రం, టి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శీను సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య,మందుల పాండు, మాజీ జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, కార్యవర్గ సభ్యులు వనం వెంకన్న ఊపునుతుల రమేష్, ఈదులకంటి కైలాష్,మాదగోని సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

నవతెలంగాణ-నాగారం

మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని నాగారం ఎస్ఐ ఐలయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మొక్కలు నాటడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటయ్య రైటర్ శేఖరు కానిస్టేబుల్స్ రవీందర్ నారాయణరెడ్డి డ్రైవర్ వీరు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ పథకాలపై శకటాలను రూపొందించాలని
- ప్రశంస పత్రాల పేర్లను ఈ నెల 13 నాటికి అందజేయాలి
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా ఈ సంవత్సరపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల విషయమై గురువారం ఆయన జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించి పరేడ్ మైదానంలో ఏర్పాట్లను స్థానిక ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశానికి సంబంధించిన నోట్స్ ను ఈ నెల 12లోగా జిల్లా అధికారులు సిపిఓకు అప్పగించాలని చెప్పారు. పరేడ్ గ్రౌండ్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం చూడాలని మున్సిపల్ కమిషనర్ ను, మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని డిపిఆర్ ఓ ను, అదేవిధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి, డిపిఆర్ఓలు సంయుక్తంగా నిర్వహించాలని పరేడ్ గ్రౌండ్ వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని. డి ఎం హెచ్ ఓ ను, కార్యక్రమం మొత్తం పూర్తయ్యే వరకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని టిఎస్ ఎస్పిడిసిఎల్ అధికారులను ఆయన ఆదేశించారు. వేడుకలలో భాగంగా ఆయా శాఖల ప్రగతిని తెలిపే విధంగా ముఖ్యమైన శాఖలు ప్రత్యేకించి నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన అన్ని పథకాలపై శకటాలను రూపొందించాలని, అంతేకాక స్టాల్స్ ఏర్పాటు చేయాలని, వీటికి సంబంధించిన పూర్తి వివరాలను సోమవారంలోగా సమర్పించాలని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఇచ్చే ప్రశంస పత్రాలకు పేర్లను ఈ నెల 13 నాటికి కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. పతాకావిష్కరణలో తప్పనిసరిగా ప్రోటోకాల్ నిబంధనలను పాటించాలని, ఎక్కడ తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దని పునరుద్ఘాటించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గార్డ్ ఆఫ్ హానర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లపై మాట్లాడారు.

గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసింది

- ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి
- మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు మంచి పరిణామం
- మీడియా చిట్ చాట్‌లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసింది.గోదావరి పైన ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసి, కృష్ణ బేసిన్లో నిర్మించే ప్రాజెక్టులపై అశ్రద్ధ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పూర్తి చేసి, జిల్లాను సస్యశ్యామలం చెయ్యాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియా చిట్ చాట్ ఆయనలో మాట్లాడారు. గత ప్రభుత్వం కాళేశ్వరంపై చూపిన శ్రద్ధ కృష్ణా బేసిన్‌లో నిర్మిస్తున్న ప్రాజెక్టులపై చూపలేదని ఆరోపించారు. మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. సుంకిశాల అవసరం లేని ప్రాజెక్టు అని సుంకిశాల ప్రాజెక్టును తాను ఆనాడే వ్యతిరేకించా నని చెప్పారు. ఆనాడు సుంకిశాల కోసం పెట్టిన ఖర్చు ఎస్ఎల్బిసి ప్రాజెక్టుకు పెట్టి ఉంటే నల్గొండ జిల్లా రైతులకు,ప్రజలకు మేలు జరిగేదని అన్నారు.

ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు పుట్టినరోజు సందర్భంగా గురువారం మున్సిపాలిటీ కేంద్రం లోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల,ఎంఈఓ శాంతయ్య పాఠశాల ఉపాధ్యాయులు బిఆర్ఎస్ నాయకులు రవీందర్, నరేష్ ,వీరేష్ ,సురేష్ పరశురాములు, శంకర్, రమేష్, నవీన్, అర్చిత్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఆట వస్తువుల అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని కొమటపల్లి అంగన్వాడీ కేంద్రం గ్రామానికి చెందిన పలువురు దాతలు 25వేల రూపాయల ఆట వస్తువులను గురువారం అందజేశారు. పిల్లలకు అందజేసిన దాతలకు అంగన్వాడీ టీచర్ శివరంజని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సిహెచ్. అనిత , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సైదులు,దాతలు సీతా రాములు సోమమ్మ, గోవర్ధన్, అనిల్ కుమార్, వెంకన్న, లింగయ్య, బాలరాజు, హాలీ, యాదగిరి, లింగయ్య, ఫరహానా పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్. సుజన, ఆయా పద్మ యశోధ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ శివారులో సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 243,244 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారికి శాశ్వత పట్టాలి పట్టాలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీడీఎస్‌యూరాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్,వాస పల్లయ్య, పేర్ల నాగన్న, గొడ్డలి నరసన్న, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ పిఓఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్ పిఓడబ్ల్యు ఉపాధ్యక్షులు జయమ్మ, హాయ్ కార్యదర్శి సూరం రేణుక, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

మండల ప్రత్యేక అధికారి బాలు

నవతెలంగాణ- నూతనకల్

వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురి అవుతారని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి కావలసిన వైద్య సేవలతో పాటు మందులను అందజేయాలని మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపిడిఓ ఇందిర అన్నారు. గురువారం మండల పరిధిలోని పెదనేమీల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని దోమల వల్ల సంభవించే డెంగ్యూ ,మలేరియా వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్ చరణ్ నాయక్ ఎం పీ ఓ శశికళ పంచాయితీ కార్యదర్శులు వినోద వైద్య సిబ్బంది శిరీష, లక్ష్మీ , వెంకన్న, ప్రమీల ఆశ కార్యకర్త సరిత తదితరులు పాల్గొన్నారు.

నేడు ముత్యాలమ్మ పండగ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్లలో ఈనెల 9న శుక్రవారం ముత్యాలమ్మ పండుగ నిర్వహించడానికి గ్రామ పెద్దలు నిర్ణయించారు, గ్రామంలోని గ్రామదేవతల విగ్రహాలను ఆలయాలను బొడ్రాయిని రంగులు వేసి ముస్తాబు చేశారు ఈ పండగ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ ,దాలం బాలమ్మ, కోట మైసమ్మ, వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలకు వెళ్ళనున్నారు, ప్రజలందరూ భాగస్వాములై గ్రామ దేవతల ముత్యాలమ్మ ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు కోరారు.

అంగన్వాడీ చిన్నారులకు పలకల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల అనిత జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం 7వవార్డులో అంగన్వాడీ చిన్నారులకు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ యూత్ నాయకులు కాసుల భాస్కర్ పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యాట విజయలక్ష్మి ,చాగంటి లావణ్య కృష్ణ, అంగన్వాడి టీచర్ పుష్పలత, చింతల సరిత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపాటించాలి

నవతెలంగాణ- అర్వపల్లి



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని సిహెచ్ఓ బిచ్చునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలంలో దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు. నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వల్ల టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా, కామెర్లు వ్యాధి సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లలిత ఎస్ ఓ లు నాగరణీ, శిరీన్,అరోగ్య కార్యకర్త జ్యోతి,ఉపాద్యాయులు,,విద్యార్థిని పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేపు ఆలేరు పురపాలక సంఘం సాయిగూడెంలో ఇటీవల మృతి చెందిన భీమ గాని జంగాలు కుటుంబానికి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానం సభ్యులు మృతురాలి బిమాగాని సంపత్ ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిగూడెం అయ్యప్ప గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాక

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణుల మండల సంఘం భవన నిర్మాణానికి, వాటర్ ప్లాంట్ ప్రారంభానికి, మండలంలోని రాయిపల్లి గ్రామంలోని గౌడ సంఘంభవన నిర్మాణానికి, కాప్రాయపల్లి గ్రామంలోని శివాంజనేయ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో, సారగండ్లగూడెం గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు నేడు మండలానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

వామ్మో భౌ.. భౌ



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో వీధి కుక్కలు రోజు రోజుకు పెరుగిపోతున్నాయి. వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్న పిల్లలను బయటకు ఆడుకోవడానికి పంపాలంటే తల్లులు జంకుతున్నారు. కుక్కలు విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి అయితే ఎటు నుంచి ఏ పిచ్చి కుక్క వచ్చి కరుస్తుందోనన్న భయం ప్రజలకు వెంటాడుతుంది. సరైన ఆహారం లభించక కొన్ని కుక్కలు, మాంసం వ్యర్థాలకు అలవాటు పడిన మరికొన్ని కుక్కలు జనాలను వెంటపడి కరుస్తున్నాయి. అధికారులు స్పందించి విధుల్లో ప్రమాదకరంగా సంచరిస్తున్న కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన పీట్టల వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కొచ్చెర్ల బాబు మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర రావు మాజీ ఉప సర్పంచ్ బయ్య వీరయ్య టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న నాయకులు సీనియర్ నాయకులు నక్క వెంకన్న , గాజుల అమృతయ్య , గాజుల ఆంధ్రయ్య , పిట్టల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

13న మందకృష్ణ మాదిగకు స్వాగత ర్యాలీ

నవతెలంగాణ-రాజాపేట

ఎస్సీ వర్గీకరణ కోసం కృషిచేసి ఈనెల 13న తెలంగాణకు వస్తున్న మందకృష్ణ మాదిగకు మండలంలోని ఎస్సీలు ఘనంగా స్వాగతం పలకాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోతుపల్లి నవీన్‌కుమార్‌లు గురువారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఇంజ మహేష్, రాము గొల్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు,%శ్రీ%, పెద్దోళ్ళ సమ్మయ్య మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు, కోయ బాలరాజు మాదిగ, మంద భాను మాదిగ, గంధమాల సురేష్ మాదిగ, సిరిపంగకుమార్ మాదిగ, పెద్దల్ల కార్తీక్ మాదిగ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బడిలీలలో వడపర్తి పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులను వడపర్తి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ ఎలిమినేటి క్రిష్టారెడ్డి శాలువతో బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రిష్టారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరినారు. ప్రాథమికోన్నత పాఠశాల వడపర్తి నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు గుర్రం రాజు ,భీంరెడ్డి శైలజ, బట్టికాడి స్వరూప, పట్ల రమేష్ లను సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొక్క ఆంజనేయులు, ఏ ఏ పిసి చైర్మన్ పద్మ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని 24 వార్డులో వేస్తున్న సీసీ రోడ్ల నాణ్యత ప్రమాణాలతో ఉండటం లేదని గత ఆరు నెలల క్రితం వేసిన రోడ్డును మళ్లీ వేస్తున్నారని, నాణ్యతతో రోడ్లను వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక 24వ వార్డులో వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్లు వేయవలసి ఉండగా కాంట్రాక్టర్లు, అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై సరియైన పద్ధతిలో ఇసుక, సిమెంటు, కంకర కలపకుండా రోడ్లు వేయడం మూలంగా రోడ్లు వేసిన 6 నెలలకే పెచ్చులు లేచి గుంతలుగా మారుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే నాణ్యత ప్రమాణాలకు పాల్పడని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, సాధనాల లింగయ్య, మామిడి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలబిల్లులు అందక.. పాడి రైతుల గోస



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాడి రైతులకు గడ్డుకాలం ఏర్పడింది. మదర్ డెయిరీ సంస్థ ఈ నెల 15 తారీకు వస్తే మూడు పాల బిల్లులు చెల్లింపు నోచుకోక పెండింగ్లో ఉన్నాయి. బిల్లు రావడానికి టైం అంటూ లేకపోవడంతో పాడి రైతుల గోస వర్ణనాతీతంగా మారింది. జూన్ జూలై ఆగస్టు నెల కావడంతో ప్రతి ఖర్చులు ఇంట్లో రెట్టింపు అవుతాయి. పిల్లల స్కూల్ ఫీజులు బట్టలు బుక్స్ ఇతర ఖర్చులు తడిసి మోపెడు అవుతాయి. దానికి తోడు సాగు కొరకు వ్యవసాయ పెట్టుబడులు ఉంటాయి. మూడు బిల్లులు ఆగిపోవడంతో దాదాపు 40 వేల రూపాయలు ఒక్కో రైతుకు ఆగిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి పాడి రైతు పరిస్థితి ఇదే మదర్ డెయిరీ ఇంకా పలు రకాల డెయిరీలు పాలు సేకరిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కోట్ల రూపాయలలో బిల్లులు నిలిచిపోవడంతో పాడి రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ప్రభుత్వం కలుగజేసుకొని పాల ఉత్పత్తిదారులకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పాడి రైతులు కోరుతున్నారు.

మొక్కల పెంపకంతోనే జీవవైద్యం పెంపు

నవతెలంగాణ- చివ్వెంల



మొక్కల పెంపకంతోనే జీవ వైద్యం పెంపొదించబడుతుందని గ్రీన్ క్రాస్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తండు నాగరాజు, ఏపీవో నాగయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, పల్లె ప్రకృతి వనంలో మొక్కలను నాటారు. జీవవైవిద్య అభివృద్ధి కొరకు ఐటిసి, గ్రీన్ క్రాస్ సంస్థలు కృషి చేస్తున్నాయని అందులో భాగంగా గ్రామంలో మొక్కల పెంపకం చేపడుతున్నామని దీని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని పేర్కొన్నారు. ఉ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సైదులు, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య, గ్రీన్ క్రాస్ సంస్థ అగ్రానమిస్ట్ కేశగాని రాంబాబు,కమ్యూనిటీ ఆర్గనైజర్ భూక్య వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

నవతెలంగాణ- నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అలక సరిత కౌన్సిలర్లు రణభంగా నాగయ్య, షేక్ బాషా తాలూరి సాయిరాం, కొనమగుండ్ల సరిత, బానోతు లలిత, కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ సిబ్బంది వార్డు అధికారులు ఆర్పీలు, శానిటేషన్ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పులు జరిగేలా చూడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు జరిగేలా వైద్యులు పని చేయాలని నల్లగొండ జిల్లా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఐఎంఎ హాలులో వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు పెంచడానికి అందరూ కృషి చేయాలని సూచించి, సీజేరియన్ వలన కలుగు నష్టాల గురించి వివరించారు.సమావేశంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్, డిటిసిఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి గారు, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు డాక్టర్ గీతావాణి, డాక్టర్ కేసా రవి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ వహీద, సూపర్వైజర్లు, ఎంపహెచ్ఏలు, ఎఏన్ఎం లు, ఎస్ఎ , జేఏ, డిఈఓ ఆఫీసు సబ్ ఆర్డినేట్స్ పాల్గొన్నారు.